నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 29-11-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 84 పేజీలు:6 వెల: రూ.1/-

సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకుని సెంట్రీ ఆత్మహత్య

గ్వాలియర్, నవంబర్ 28: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ పట్టణంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది.

ఎయిర్‌ఫోర్స్ వాచ్ టవర్‌పై సెంట్రీగా విధులు నిర్వహిస్తున్న 54 ఏండ్ల వ్యక్తి సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే, అతని ఆత్మహత్యకు సంబంధించి ఎలాంటి సూసైడ్ నోట్ లభించలేదు.

ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తాము వెళ్లేసరికి మృతదేహం మెట్లపై పడి ఉన్నదని, ఛాతి మీద రైఫిల్ ఉన్నదని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నామని చెప్పారు.

బండి పాదయాత్రకు హైకోర్టు అనుమతులు

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా పాదయాత్ర చేసేందుకు సిద్ధమైన బండి సంజయ్ కు లైన్ క్లియర్ అయ్యింది. పోలీసుల అభ్యంతరాల నేపథ్యంలో ఆయన చేపట్టాల్సిన తదుపరి పాదయాత్ర నిలిచిపోతుందన్న ఆలోచనలో ఉన్న దానికి భిన్నంగా తాజాగా తెలంగాణ హైకోర్టు అనుమతులు జారీ చేస్తూ నిర్ణయం తీసుకుంది.యితే.. ఇందుకోసం కొన్ని పరిమితుల్ని నిర్దేశించింది. న్యాయంగా తాము చేస్తున్న పాదయాత్రను అడ్డుకోవాలని ప్రయత్నించిన తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలినట్లైందన్న మాట బీజేపీ నేతల నోటి నుంచి వినిపిస్తోంది.విడతల వారీగా పాదయాత్రను చేస్తున్న తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ తాజాగా తన ఐదో పాదయాత్రను చేపట్టేందుకు సిద్ధం కావటం.. అందుకు పోలీసులు అభ్యంతరం తెలుపుతూ అడ్డు పెట్టటం తెలిసిందే. బండి పాదయాత్ర జరిపితే శాంతిభద్రత సమస్యలు చోటు చేసుకుంటాయని పోలీసులు అభ్యంతరం చెబుతూ..పాదయాత్ర చేసేందుకు సిద్ధమై వెళుతున్న బండిని అడ్డుకోవటం తెలిసిందే. ఈ నేపథ్యంలో లంచ్ మోషన్ పిటిషన్ ను ఈ రోజు (సోమవారం) హైకోర్టులో దాఖలు చేశారు. దీనిపై ఇరువర్గాల మధ్యన పెద్ద ఎత్తున వాదనలు చోటు చేసుకున్నాయి.బైంసా పట్టణంలోకి వెళ్లకుండా బయట నుంచి పాదయాత్ర జరుపుకోవాలని పేర్కొన్న హైకోర్టు అందుకు పలు పరిమితుల్ని పేర్కొంది. బహిరంగ సభను భైంసా పట్టణంలో నిర్వహించటానికివీల్లేదని చెప్పిన కోర్టు.. బైంసాకు మూడు కిలోమీటర్ల దూరంలోనే సభను నిర్వహించుకోవాలని స్పష్టం చేసింది. అంతేకాదు.. పాదయాత్రలో భాగంగా బైంసాలోకి వెళ్లకూడదని పేర్కొంది. విచారణలో భాగంగా బీజేపీ తరపు న్యాయవాది రామచందర్ రావు తన వాదనలు వినిపిస్తూ బైంసాలోకి పాదయాత్ర వెళ్లదన్నారు.దీంతో స్పందించిన హైకోర్టు.. బైంసాలోకి పాదయాత్ర వెళ్లకుంటే పోలీసులకు అభ్యంతరం ఏమిటని ప్రశ్నించింది. పాదయాత్రలు రాజకీయ పార్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుగా హైకోర్టు పేర్కొంది. దీంతో.. పాదయాత్రకు హైకోర్టు అనుమతి లభించటంతో బీజేపీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసుల్ని ప్రయోగించిందన్న ఆరోపణలు చేయటం తెలిసిందే.

30 న ACE- DIOCESE 8 8 వ వార్షికోత్సవ వేడుకలు

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఈ నెల 30 బుధవారం ఉదయము 10 గంటలకు బాబు జగజీవన్ భవన్ లో ంఅఇ- ఆమాఅఖాఇ 8 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ంఅఇ- ఆమాఅఖాఇ ఆర్చబిషప్ ది మోస్ట్ రెవెరెండ్ విజయ మోహన్ రావు తెలిపారు.ఈ సందర్భముగా అనేదికమంది పాస్టర్స్ లకు గ్రాడ్యుయేషన్ మరియు డిగ్రీ హోనరరీ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 33 మంది అర్హతలను పరిశీలించి అర్హతకలిగిన వారిని ంఅఇ- సమస్త బిషపులుగా పాటభిషేకము నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. వేడుకలు ప్రారంభగా జాతీయ జెండాలను పట్టుకొని భారత జాతికికి గౌరవ సూచనగా వందన గీతముకతో కార్యక్రమము ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిషపులు హాజరు విజయ మోహన్ రావు తెలిపారు.

రేవంత్ రెడ్డిని దించెయ్యాలని తాను అనలేదు: జగ్గారెడ్డి

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : తాను ఉన్నది ఉన్నట్టు మాట్లాడతానని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పేర్కొన్నారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలలో అసమ్మతి ఉంటుందని పేర్కొన్నారు. కొందరు అసమ్మతిని కోవర్టులు అంటున్నారన్నారు. తాను మొదటి నుంచి పీసీసీ కావాలని అడుగుతున్నానని.. వచ్చే వరకూ తాను అడుగుతూనే ఉంటానన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ ఉన్నపుడు ఆయన్ను దించేయాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అభిమానులు లేఖలు రాయలేదా? అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డిని దించెయ్యాలని తాను అనలేదని.. ఎన్నికల వరకూ కొనసాగించాలనే కోరుతున్నానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే ఎన్నికలు జరగాలన్నారు. జగ్గారెడ్డి పార్టీ కోసం పని చేస్తాడని.. నిర్ణయాలని రెవంత్ రెడ్డినే తీసుకుంటున్నాడన్నారు. అందరిని కలుపుకొని నిర్ణయాలు తీసుకోవడం లేదనిపేర్కొన్నారు. తాను మట్లాడితే ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిస్తున్నారు అంటున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తే తాను సంపూర్ణంగా సహకరిస్తానని జగ్గారెడ్డి తెలిపారు.

చరిత్రలో నేటినిజం



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

ఏరియల్ వ్యూ ద్వారా యాదాద్రి పవర్ ప్లాంట్‌ను పరిశీలించిన సీఎం కేసీఆర్

నల్లగొండ, నవంబర్ 28: యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్ పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారులతో కలిసి కేసీఆర్ ఏరియల్ వ్యూ ద్వారా పనుల పురోగతిని పరిశీలించారు.

నిర్మాణ పనుల వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫస్ట్ స్టేజ్ యూనిట్ 2లో బాయిలర్ నిర్మాణంలో 82 మీటర్ల ఎత్తులోని 12వ ఫ్లోర్‌లో జరుగుతున్న పనులను సీఎం నిశితంగా పరిశీలించారు. మరికాసేపట్లతో ఉన్నతాధికారులతో కేసీఆర్ సమీక్ష నిర్వహించనున్నారు. 2023, డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి, విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రానికి వెలుగులు పంచాలని జెన్‌కోకు సూచించారు. పనులను వేగవంతం చేయాలన్నారు.

2015లో ఈ పవర్ ప్లాంట్ పనులు ప్రారంభం కాగా, ఇప్పటికే ప్లాంటులో రెండు యూనిట్ల పనులు 90 శాతం పూర్తయ్యాయి. మిగతా మూడు యూనిట్లు 70 శాతం వరకు అయ్యాయి. 5 వేల ఎకరాల్లో రూ.29,965 కోట్లతో 4 వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంతో 5 పవర్ ప్లాంట్లను నిర్మిస్తున్నారు.

ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్,ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మిత సబర్వాల్, జెన్‌కో సీఎండీ ప్రభాకర్ రావు, రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్, బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కోటి రెడ్డి, ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, శానం పూడి సైదిరెడ్డి, గాదరి కిషోర్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, నల్లగొండ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, తదితరులు ఉన్నారు.

పెట్టుబడులకు తెలంగాణ అత్యంత అనుకూలం.. డిఫెన్స్ కంపెనీలను ఆహ్వానించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 28: దేశంలో అతిపెద్ద డిఫెన్స్ ఎకో సిస్టం కలిగి ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని, ఏడు సంవత్సరాలకు పైగా ఇక్కడి డిఫెన్స్ ఎకో సిస్టం భారీగా విస్తరించిందని మంత్రి కేటీఆర్ అన్నారు. సీఐఐ, సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అండ్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (రాఎఐఎ) ఆధ్వర్యంలో జరిగిన డిఫెన్స్ కంపెనీల ప్రతినిధుల రౌండ్ టేబుల్ భేటీలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో కేటీఆర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో డిఫెన్స్ తయారీ రంగంలో ఉన్న అవకాశాలను వివరించారు.

డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో స్థానికంగా సుమారు 1000కి పైగా ఓఇఇ సంస్థలు పనిచేస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో ఉన్న డిఫెన్స్ పరిశోధన, అభివృద్ధి రంగం అత్యంత కీలకమైనదని, ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి మిస్సైల్ హబ్ ఆఫ్ ఇండియాగా పేరు ఉన్నదనన్నారు. ఇక్కడే డిఆర్డీవో, బెల్, హాల్ వంటి అనేక రక్షణ రంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్, డిఫెన్స్ సంస్థలు సైతం తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.

అమెరికా, యూకే, ఫ్రాన్స్, ఇజ్రాయిల్, అనేక ఇతర దేశాలకు చెందిన ప్రముఖ రాఇఓ (ఒరిజినల్ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్) కంపెనీలు ఒకేచోట ఇంత భారీగా పెట్టుబడులు పెట్టిన నగరం ప్రపంచంలో ఇంకొకటి లేదంటే ఆశ్చర్యం లేదని మంత్రి కేటీఆర్ తెలిపారు. ప్రఖ్యాత డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంస్థలైన లాక్ హీడ్ మార్టిన్, బోయింగ్, జి ఈ, సాఫ్రాన్ వంటి అనేక కంపెనీలు తమ కార్యకలాపాలను హైదరాబాదులో నిర్వహిస్తున్న విషయాన్ని తన ప్రసంగంలో ప్రస్తావించారు.

తెలంగాణ ప్రభుత్వం స్పేస్ మరియు డిఫెన్స్ రంగాన్ని ఒక ప్రాధాన్యత రంగంగా గుర్తించినదని తెలిపారు. ఈ రంగంలో భారీగా పెట్టుబడులు సాధించేందుకు అవసరమైన పరిపాలనపరమైన సంస్కరణలను చేపట్టిన విషయాన్ని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ బిబతిజూజీబబ విధానం, హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, కోతలులేని 24 గంటల పారిశ్రామిక విద్యుత్తు సదుపాయం వంటి అంశాలను తమ పెట్టుబడి ప్రణాళికల్లో పరిగణలోకి తీసుకోవాలని డిఫెన్స్ కంపెనీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్- టాస్క్ ఆధ్వర్యంలో ప్రభుత్వం తన సొంత ఖర్చులతో ప్రవేట్ సంస్థలకు అవసరమైన మానవ వనరుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, దీంతోపాటు ప్రపంచ స్థాయి క్రాన్ ఫీల్డ్ యూనివర్సిటీ వంటి వాటితో సైతం తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందాలను చేసుకుందని కేటీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన టీ హబ్, వీ హబ్, టీ వర్క్స్ వలన హైదరాబాదులో ఇన్నోవేషన్ ఈకో సిస్టం బలంగా ఉన్నదని కేటీఆర్ తెలిపారు. బోయింగ్ కంపెనీ ఇన్నోవేషన్ కార్యక్రమాలు మరియు కేంద్ర ప్రభుత్వం డిఫెన్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎఆఇచీ వంటి ఇంకుబేషన్ కార్యక్రమాలను సైతం చేపడుతున్న విషయం మంత్రి కేటీఆర్ తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో ఆదిభట్ల, నాదర్గుల్, జిఎంఆర్ ఏరోస్పేస్, హార్డ్వేర్ పార్క్, ఈ-సిటీ, ఇబ్రహీంపట్నంలో టీఎన్ ఐఐసి ఏర్పాటుచేసిన పారిశ్రామిక పార్క్ వంటి ప్రత్యేకమైన ఏరోస్పేస్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ పార్కులు తెలంగాణలో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి తమ పెట్టుబడులతో రావాలని డిఫెన్స్ మరియు ఏరోస్పేస్ కంపెనీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేసిన కేటీఆర్, తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పెట్టుబడి సంస్థలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందించి, అండగా ఉంటుందని తెలిపారు.

ఢిల్లీలో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో తెలంగాణ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, తెలంగాణ ప్రభుత్వం తరఫున ఢిల్లీలో ఓ ఎస్ డి గా ఉన్న సీనియర్ అధికారి సంజయ్ జాజు, తెలంగాణ పరిశ్రమల శాఖ ఉన్నతాధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఏరో స్పేస్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కరోనా వైరస్‌తో సతమతమవుతున్న చైనా

న్యూ ఢిల్లీ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ కనుమరుగవుతున్న తరుణంలో కొవిడ్‌కు పుట్టినిల్లుగా భావిస్తున్న చైనాలో మాత్రం కేసులు పెరుగుతుండటం ఆందోళనకు గురి చేస్తోంది. అక్కడ గత కొన్ని రోజులుగా వేలల్లో కేసులు నమోదవుతున్నాయి. తాజాగా వరుసగా ఐదో రోజు చైనాలో రికార్డు స్థాయిలో కేసులు వెలుగు చూశాయి. ఆదివారం ఒక్కరోజే 40,347 కొవిడ్ కేసులు నమోదైనట్లు చైనా ఆరోగ్య శాఖ కమిషనర్ వెల్లడించింది. అందులో 3,822 కేసులు వైరస్ లక్షణాలతో ఉన్నట్లు తెలిపింది. 36,525 మందికి ఎలాంటి లక్షణాలు లేవని పేర్కొంది. ఇక చైనాలో 3,11,624 కొవిడ్ కేసులు రికార్డు అయినట్టు అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు కొత్త కరోనా ఇన్ఫెక్షన్ కారణంగా 5,232 మంది చనిపోయారు.వైరస్ కట్టడికి చైనా ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధిస్తోంది. ఇందులో భాగంగా 'జీరో కొవిడ్' పాలసీని అమలు చేస్తూ లక్షల మంది ప్రజల్ని ఇంటికే పరిమితం చేసింది. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. షాంఘై నగరంలో వేల మంది చైనీయులు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. కొవిడ్ లాక్‌డౌన్‌ను అంతం చేయాలని నినాదాలు చేశారు. ఆంక్షలకు వ్యతిరేకంగా ఖాళీ కాగితాలు, రాత్రిపూట మొబైల్ ఫోన్ల ఫ్లాష్‌లైట్లను ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసనలు తెలుపుతున్నారు. వీరికి మద్దతుగా నెటిజన్లు సైతం ఖాళీ కాగితాల చిత్రాలను పోస్టులుగా పెడుతున్నారు. ఆందోళనకారులకు చెందిన వీడియోలు ప్రస్తుతం చైనా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

దేశానికే తలమానికంగా 125 అడుగుల భారీ విగ్రహం : మంత్రి కొప్పుల

హైదరాబాద్, నవంబర్ 28: హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ పక్కనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మృతివనం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి, దేశంలోనే ఎత్తయిన 125 అడుగు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహం తెలంగాణ కే మాణిహారంగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ విగ్రహం నిర్మాణం పనులు 2023 ఫిబ్రవరి నాటికి పూర్తి అవుతాయాని, ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్మాణ పనులు త్వరితగతిన జరుగుతు న్నాయని అన్నారు.హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద 11.5 ఎకరాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న 125 అడుగుల పొడవైన అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను సోమవారం నాడు అధికారులతో కలిసి మంత్రులు కొప్పుల ఈశ్వర్, వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ కి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటే ఎంతో గౌరవమని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దేశంలో అతి ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రంలో నెలకొల్పుతామని, స్మృతివనాన్ని తీర్చిదిద్దుతామని 2016 ఏప్రిల్ 14న నిర్వహించి అంబేద్కర్ గారి జయంతి కార్యక్రమంలో సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించారని మంత్రి కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జనరంజక పాలన కొనసాగిస్తున్నారని మంత్రులు చెప్పారు.

హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్మితమవుతున్న ఈ కట్టడాల గురించి సీఎం కేసీఆర్ మానిటరింగ్ చేస్తున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. విగ్రహం అడుగు భాగంలో పార్లమెంట్ తరహా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. అంబేద్కర్ విగ్రహం కింది భాగంలో అంబేద్కర్ ఫొటో గ్యాలరీతో పాటు ఆయన గొప్పతనం, జీవిత చరిత్రను ఏర్పాటు చేస్తావన్నారు. ఇందులో సినిమా థియేటర్ కూడా ఉంటుందన్నారు. అంబేద్కర్ విగ్రహం పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు, సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు తమకు సలహాలు సూచనలు ఇస్తున్నారని తెలిపారు, 2023 ఫిబ్రవరి నెలలో పనులు పూర్తి చేస్తామన్నారు. ఏప్రిల్‌లో అంబేద్కర్ జన్మదిన వేడుకలు సందర్భంగా విగ్రహాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.

వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంలో కీలక పరిణామం

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసు దర్యాప్తు మరో రాష్ట్రానికి బదిలీపై ఒకటి, రెండు రోజుల్లో తీర్పు వెలువడనుంది. తన తండ్రి హత్య కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ... వైఎస్ సునీత పిటిషన్‌పై జస్టిస్ ఎం.ఆర్ షా తీర్పు ఇవ్వనున్నారు. ఎర్ర గంగిరెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ శుక్రవారానికి కోర్టు వాయిదా వేసింది. వివేకా హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీపై తీర్పు వచ్చిన తర్వాత నిందితుడు గంగిరెడ్డి బెయిల్‌పై విచారణ జరుపుతామని ధర్మాసనం తెలిపింది.

రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన లేదు: మంత్రి హరీష్ రావు

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణలో ముందస్తు ఎన్నికల ప్రచారం మళ్లీ మొదలైంది. డిసెంబర్ లోనే అసెంబ్లీ సమావేశాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని.. అనంతరం అసెంబ్లీ రద్దు ప్రకటన చేస్తారని.. ముందస్తుకు కేసీఆర్ వెళతారని ప్రచారం సాగుతోంది.తాజాగా కేసీఆర్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టడం.. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజల్లోనే ఉండాలని ఆదేశించడంతోపాటు అభివృద్ధి పనులు చేస్తున్నారు. మెట్రో రెండో దశ ప్రారంభం లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో ముందస్తు ఎన్నికల కోసం ప్రభుత్వం సిద్ధమైందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముందస్తు ఎన్నికల ప్రచారంపై రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు స్పందించారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన తమ పార్టీకి లేదని.. తాము కానీ.. తమ పార్టీ అధినేత కూడా ఎక్కడా చెప్పలేదన్నారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం టీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు.ముందస్తు ఎన్నికలకు వెళ్తామనేది బీజేపీ జ్యోతిష్యులు చెప్పే మాటలు అని.. వాళ్లే అప్పుడప్పుడు ఎన్నికలపై జోస్యం చెబుతారంటూ హరీష్ సెటైర్లు వేశారు. తాము జైలుకు వెళ్తామని.. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి వస్తారని కొంతమంది బీజేపీ నేతలు జ్యోతిష్యం చెబుతూ ఉంటారని హరీష్ రావు విమర్శించారు.మునుగోడులో టీఆర్ఎస్ కు మెజార్టీ తగ్గడాన్ని చూసి బీజేపీ బలపడిందని అనకుంటే పొరపాటు అని.. బీజేపీ నేతలు వాపును చూసి బలుపు అనుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఐదు నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగితే రెండు ఉప ఎన్నికల్లో బీజేపీ డిపాజిట్లు కోల్పోయిందన్నారు. హుజూర్ నగర్ నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో బీజేపీకి సరైన అభ్యర్థులే దొరకలేదని.. అక్కడ ఆ పార్టీ బలంగా లేదన్నారు. దుబ్బాక హుజూరాబాద్ మునుగోడులో బీజేపీ వ్యక్తుల బలం వల్లే అన్ని ఓట్లు గెలుపు వచ్చాయని హరీష్ రావు తెలిపారు.వచ్చే ఎన్నికల్లో తమకు కాంగ్రెస్ తోనే పోటీ ఉంటుందని హరీష్ రావు అన్నారు. మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ ఉందని.. కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ చాలా బలంగా ఉందని హరీష్ రావు అన్నారు.

కేసీఆర్ తన వెంట ఉన్నంత వరకూ ఐటీ ఈడీ సీబీఐ దాడులకు భయపడను-కార్మిక శాఖా మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ కార్మిక ఉపాధి శాఖ మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో కేసీఆర్ అధికారంలోకి వస్తే ఐటీ దాడులు ఉండవు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో కేసీఆర్ అధికారంలోకి వస్తే ఐటీ దాడులు చేయించమని.. ప్రతీ ఒక్కరూ వాలంటరీగా ట్యాక్స్ లు చెల్లించేలా కొత్త చట్టాన్ని తీసుకొస్తామని తెలిపారు. అందరికీ పన్ను మినహాయింపు ఇస్తామని.. ఎవరికి వారు స్వయంగా ముందుకొచ్చి పన్ను కట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసీఆర్ తన వెంట ఉన్నంతవరకూ ఐటీ ఈడీ సీబీఐ లాంటి దాడులకు తాను భయపడనని మల్లారెడ్డి స్పష్టం చేశారు.ఇక కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే ఇన్ కం ట్యాక్స్ రియలైజ్ చేస్తామని.. ఎవరు ఎంతైనా సంపాదించుకోవచ్చని తెలిపారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని బహిలాంపూర్ లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసీఆర్ పై ప్రశంసల జల్లులు కురిపించారు. అంబేద్కర్ తర్వాత పేద ప్రజలకు మంచి చేసిన వ్యక్తి కేసీఆర్ అని ప్రశంసించారు. కేసీఆర్ గొప్ప మహాత్ముడు అంటూ చెప్పుకొచ్చారు.

2024 ఎన్నికల్లో కేంద్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని మల్లారెడ్డి జోస్యం చెప్పారు. ఐటీ దాడులు తనకేమీ కొత్త కాదని.. దాడులకు భయపడేది లేదని తెలిపారు. కేసీఆర్ తన వెంటే ఉన్నారని.. ఆయన తన వెంట ఉన్నంతకాలం తనను ఎవరూ ఏమీ చేయలేరన్నారు.ఇటీవల మల్లారెడ్డి పై రెండు రోజుల పాటు ఐటీ మెరుపు దాడులు నిర్వహించింది.

ఈ సోదాల్లో కోట్ల నగదుతోపాటు పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఐటీ దాడులు ఉండవంటూ మల్లారెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

తెలంగాణ రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విద్యాసంస్థల్లో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నట్టు ప్రాథమికంగా గుర్తించాయి. ప్రభుత్వ రాయితీలతో సొసైటీ కింద నడుస్తున్న మల్లారెడ్డి విద్యాసంస్థల్లో నిర్ధేశించిన ఫీజు కంటే ఎక్కువ మొత్తాలు వసూలు చేసినట్టు గుర్తించారు.అదనంగా వసూలు చేసిన మొత్తాలను నగదు రూపంలో తీసుకున్నట్టు ఆధారాలు సేకరించినట్టు ఐటీ వర్గాలు తెలిపాయి.

అనధికారికంగా లెక్కల్లో చూపకుండా నగదు రూపంల

దోమల నిర్మూలనకు మానవ హారం కడదాం

కంటికి కనిపించన కరోనా విపత్తు కల్లోలంలో విశ్వమానవాళి కొట్టుకుపోయింది, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఊపిరి పీల్చడానికి విశ్వప్రయత్నాలు చేసింది, ఇంకా కోవిడ్-19 కోరలను గుర్తుచేసుకుంటూ భయం భయంగా జీవనయానం చేస్తూనే ఉంది. కనిపించని వైరస్ విపత్తు వలె కాకుండా కనిపించే దోమలు శతాబ్దాలుగా తమ కోరలతో మనుషుల్ని కాటు వేస్తూ ప్రజారోగ్య సమస్యను సృష్టించి మరో మహమ్మారి వలె మానవాళిని వెంటపడుతూనే ఉంది. శతాబ్దాల దోమ కాటుకు నేటికీ సమాధానం దొరకలేదు, వెతుకుతారనే ఆశలు కూడా సన్నగిల్లుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వ యంత్రాంగాలు దోమలను ప్రజలకు వదిలేసి, జాగ్రత్తగా ఉండండంటూ నీతి పలుకులు పలుకుతున్నారేగాని, దోమల నివారణకు సమగ్ర పథకాలను అమలు పరచడంలో విఫలమైనారని 70 శాతం ప్రజలు విశ్వసిస్తున్నారు. దోమ కాటు నుంచి రక్షణ పొందడానికి దాదాపు 44 శాతం కుటుంబాలు మస్కిటో రిపెలెంట్స్ మెషిన్స్, కాయిల్స్, రాకెట్స్, లిక్విడ్స్, స్ప్రేలు, క్రీమ్స్, ఫాగింగ్స్, పాచ్చెస్ లాంటి జాగ్రత్తల కోసం నెలకు కనీసం రూ 200/- వెచ్చిస్తున్నారు. ఇటీవల డెంగ్యూ వ్యాధిగ్రస్థుల సంఖ్య దినదినం పెరుగుతున్నదని అధ్యయనాలు వివరిస్తున్నాయి.

దోమ కాటు సంబంధ వ్యాధులు:

దోమ కాటుతో సంక్రమించే ప్రోటోజోవా, మైయాసిస్, హెల్మింథియాసిస్, వైరస్ లాంటి సూక్ష్మజీవుల కారణంగా వ్యాధులు కలుగుతాయి. అనాఫిలిస్ దోమ కాటుతో మలేరియా, ఎన్సిఫలైటిస్/ఫైలేరియాసిస్ లాంటి వ్యాధులు, ఏడెస్ రకం దోమ కాటుతో డెంగ్యూ, చికెన్ గున్యా, లింఫాటిక్ ఫైలేరియాసిస్, జీకా వైరల్ జ్వరం, యెల్లో వైరల్ ఫివర్ లాంటి రోగాలు, క్యూలెక్స్ రకం దోమ కాటుతో జపనీస్ ఎన్సిఫలైటిస్, వెస్ట్ నైల్ వైరస్, ఫైలేరియాసిస్ లాంటి ప్రాణాపాయ వ్యాధులు సంక్రమిస్తాయి. ప్రపంచవ్యాప్త వ్యాధుల్లో 17 శాతం అంటువ్యాధులు దోమ కాటు లాంటి వెక్టర్-బార్న్ రోగాలతో సతమతం అవుతున్నారని, ఏడాదికి 7 లక్షల మరణాలు నమోదు అవుతున్నాయని ఐరాస నివేదికలు తెలుయజేస్తున్నాయి. దోమ కాటుతో సంక్రమించే మలేరియా బారిన ఏడాదికి 219 మిలియన్ల ప్రజలు పడుతున్నారని, కనీసం 4 లక్షల మరణాలు నమోదు కావడం గమనించబడింది. ప్రపంచవ్యాప్తంగా 129 దేశాలకు చెందిన 3.9 బిలియన్ల ప్రజలు డెంగ్యూ బారినపడవచ్చని హెచ్చరిస్తున్నారు. భారత్‌లో 95 శాతం జనాభా అపరిశుభ్ర నివాస ప్రాంతాల్లో దోమలతో సహజీవనం చేస్తూ ఉండడంతో వ్యాధులు సంక్రమిస్తున్నాయి. దోమ కాటు వ్యాధులు అధికంగా ఒరిస్సా, ఝార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్, యంపీ, ఏపీ, మహారాష్ట్రా, గుజరాత్, కర్నాటక, వెస్ట్ బెంగాల్ లాంటి రాష్ట్రాల మురికి వాడలు, గ్రామీణ, గిరిజ ప్రాంతాల్లో అధికంగా నమోదు అవుతున్నది.

మలేరియా టీకాలు రానున్నాయా ?

ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొనుటతో దోమ కాటు వ్యాధుల్ని నివారించవచ్చని తెలుసుకోవాలి. దోమ కాటు వ్యాధుల వల్ల విశ్వవ్యాప్తంగా దేశాలు అధిక ఆర్థిక వనరులను ఖర్చు చేయడం, దోమల నిర్మూలన పోరాటాలు నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నాయి. ఆక్స్‌ఫర్డ్‌కు చెందిన బుర్కినా ఫాసో, సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (యస్ఐఐ)లతో పాటు పలు ప్రపంచ సంస్థలు ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ ఏక కణ జీవి కారణం మలేరియా వ్యతిరేక టీకాలను రూపొందించే పరిశోధనలు చేయడం, ఆ ఫలితాలు క్లినికల్ ట్రయల్స్ స్థాయిలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఇటీవల రూపొందించిన 'ఆర్21' మలేరియా టీకా 77 శాతం ఎఫికసీని ప్రదర్శించిందని తెలుస్తున్నది. యూకెకు చెందిన 'గ్లాస్కో స్మిత్ క్లైమ్', లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రోపికల్ మెడిసిన్ సమన్వయంతో రూపొందించిన 'మాస్ట్విరిక్స్' టీకాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినట్లు తెలుస్తున్నది. ఈ మలేరియా టీకాను కెన్యా, మలావి, ఘానా లాంటి దేశాల్లో 8 లక్షల బాలలపై ప్రయోగించడం, 50 శాతానికి పైగా ఎఫికసీ గుర్తించడం కూడా జరిగిందని నివేదికలు తెలుపుతున్నాయి. గ్లాస్కో సంస్థతో హైదరాబాద్‌కు చెందిన 'భారత్ బయోటెక్' కంపెనీ ఒప్పందం ద్వారా భువనేశ్వర్ కేంద్రంగా ఇండియాలో కూడా మలేరియా టీకా రూపొందించే ప్రయోగాలు కొనసాగనున్నాయని తెలుస్తున్నది.

డెంగ్యూ టీకాల ప్రయోగాలు:

ఏడెస్ ఏజిప్టీ రకం దోమ కాటుతో సంక్రమించే డెంగ్యూ వ్యాధి ఇండియాలో ప్రాణాంతకంగా మారుతున్నది. నాలుగు రకాలైన డెంగ్యూ వైరస్‌లు కనుగొనబడిన కారణంగా ఒకే రకమైన టీకా రూపొందించడం కష్టంగా తోస్తున్నది. 'డెంగ్వాక్సిన్' అనబడే డెంగ్యూ టీకాను 'సనోఫీ పాస్చర్' రూపొందించగా 45-78 ఎఫికసీతో నాలుగు రకాల డెంగ్యూ వైరస్‌లకు వ్యతిరేకంగా క్రియాశీలతను ప్రదర్శించిందని అధ్యయనాలు వివరిస్తున్నాయి. కోవిడ్-19 టీకా రూపొందించిన మార్గంలోనే డెంగ్యూకు వ్యతిరేకంగా కూడా భారత్‌కు చెందిన 'జైడస్ కాడిలా' డియన్ఏ టీకాను రూపొందించడం జరుగుతున్నది.

దోమలు, ఈగలు లాంటి వెక్టర్-బార్న్ వ్యాధుల నివారణకు టీకాలను రూపొందించడం, వ్యాధులను నయం చేసే ఔషధాలు/చికిత్స మార్గాలు అందుబాటులో ఉంచడం, వ్యాధులు సంక్రమించకుండా పలు ముందు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమైనవిగా గుర్తించాలి. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం లాంటి సమస్యలున్న భారత్ లాంటి దేశాలకు దోమ కాటు అత్యంత ప్రమాదకరమైందని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోవచ్చనే విషయాలను సామాన్య జనులు గుర్తించాలి, విద్యావంతులు దోమ కాటు తెచ్చే చేటును విస్తృత ప్రచారం చేయాలి. అందరం చేయి చేయి కలిపి దోమలు కనిపించని ఆవాసాలను నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఎంజెపి బిసి మహిళా వ్యవసాయ డిగ్రీ కాలేజీలో ప్రవేశాలు

- డిసెంబర్ 5లోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి
- కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్); మహాత్మా జ్యోతిభా పూలే బీసీ సంక్షేమ వ్యవసాయ మహిళా గురుకుల డిగ్రీ కాలేజీలో మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని మహాత్మా జ్యోతిభాపూలే బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ డిగ్రీ కాలేజీలో మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎంసెట్, అగ్రిసెట్ లో వచ్చిన ర్యాంకు ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరం మహిళా వ్యవసాయ డిగ్రీ కాలేజీలు వనపర్తి, కరీంనగర్ లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు మహాత్మా జ్యోతిభాపూలే బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల వెబ్ సైట్ http://mjptbcwreis.telangana.gov.in/ను సందర్శించాలని మల్లయ్య బట్టు సూచించారు.

తెలంగాణలో బస్సుయాత్ర ప్రారంభించనున్న చంద్రబాబు?

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో జిల్లాల పర్యటనలు ప్రారంభించారు. ఆయన పర్యటనలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నది. ఏపీలో బలమైన ప్రతిపక్షంగా ఉన్న టీడీపీ ఎలాగైనా సరే అక్కడ 'లాస్ట్ ఛాన్స్' పేరుతో అధికారంలోకి రావాలని చంద్రబాబు ప్రయత్నాలు ప్రారంభించారు. వచ్చేసారి పొత్తులతో అయినా.. లేకున్నా అయినా కూడా అధికారం సంపదించాలని యోచిస్తున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణలో కూడా చంద్రబాబు ఇదే తరహా పర్యటనకు ప్లాన్ చేస్తున్నారు. బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ను తెలంగాణ అధ్యక్షుడిగా నియమించడం ద్వారా చంద్రబాబు ఇప్పటికే తన ఉద్దేశాన్ని స్పష్టం చేశారు. డిసెంబర్ 21న ఖమ్మంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ఆ తర్వాత చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేయాలని డిసైడ్ అయ్యారు. 2023లో టిఆర్ఎస్ -బిజెపిలు పోటీపడి తెలంగాణ హంగ్ అసెంబ్లీ వస్తే టిడిపి కింగ్ మేకర్ పాత్ర పోషించాలని చంద్రబాబు భావిస్తున్నారు. అయితే చంద్రబాబు తెలంగాణాలో పార్టీని చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడంతో నేతలంతా వివిధ పార్టీల్లో చేరిపోయారు. మిగిలిపోయిన సమయం చాలా తక్కువ కాబట్టి ఇప్పుడు పునర్నిర్మాణం పెద్ద సవాలుగా మారనుంది. అయితే క్యాడర్ మాత్రం పదిలంగా ఉండడంతో మళ్లీ పుంజుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్తో టీడీపీ పొత్తు పెట్టుకుని రెండు ఎమ్మెల్యే సీట్లు టీడీపీ గెలుచుకుంది. ఈసారి పొత్తుకు అవకాశం లేదు. మరి ఆ పార్టీ స్వతంత్రంగా పోటీ చేస్తుందా లేక పొత్తు పెట్టుకుంటుందా అనేది చూడాలి.

మల్లారెడ్డి విద్యాసంస్థలకు పొంచి ఉన్న గండం?

- సైలెంట్ ఐన టీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కేంద్ర ద్యాప్తు సంస్థల దాడితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న టీఆర్ఎస్ లో ఇప్పుడు మల్లారెడ్డి తర్వాత ఎవరు అంటూ చర్చ సాగుతోంది. కేసీఆర్ ఇచ్చిన ధైర్యంతో మల్లారెడ్డి చెలరేగిపోయారు. కానీ కేసుల పాలయ్యారు. కేంద్ర సంస్థలు మాత్రం వదిలేలా కనిపించడం లేదు. రాజకీయ ఒత్తిడితో సోదాలు చేసినా వారి పని వారు చేసుకెళతారు కానీ తప్పుడు లెక్కలు సాక్ష్యాలతో ఇరికించరు. కానీ మల్లారెడ్డి మాత్రం కేసీఆర్ చెప్పారని వారిపై ఆరోపణలు చేశారు. కొట్టారన్నారు. కేసులు పెట్టారు. కానీ ఇదే మల్లారెడ్డిని తీవ్రంగా దెబ్బతీసిందని.. ఆయన మరింతగా కూరుకుపోతారని అంటున్నారు. ఆయన విద్యాసంస్థలకు గండం పొంచి ఉందని ప్రచారం సాగుతోంది. మల్లారెడ్డిలాగే తాము చేస్తే ఇరుక్కుపోతామని టీఆర్ఎస్ నేతలు సైలెంట్గా ఉంటున్నారు. గంగుల కమలాకర్ ఇంటిపై ఈడీ దాడులు చేసినా ఆయన నోరుజారలేదు. ఆయన ఇంటి తాళాలు పగులకొడితే తానే పగులకొట్టామని చెప్పానని కవర్ చేశారు. ఈడీ అధికారులపై ఒక్క మాట మాట్లాడలేదు. దర్యాప్తునకు సహకరిస్తానన్నారు. ఇతరలూ అంతే.. ఐటీ ఈడీ అధికారులపై తిరగబడితే ట్రైయిన్ రివర్స్ అవుతుందని అందరికీ తెలుసు. కానీ మల్లారెడ్డి మాత్రం తొడకొట్టాడు. దీంతో ఆయనను మరింతగా టార్గెట్ చేశారు. కేసీఆర్ మా వెనుక ఉన్నారని.. ఆయన మాటే శిరోధార్యమని భావించిన నేతలు ఇప్పుడు మల్లారెడ్డి ఎపిసోడ్ చూసి భయపడిపోతున్నారు. కేంద్రదర్యాప్త సంస్థలతో పెట్టుకుంటే మొదటికే మోసం వస్తుందని.. సీఎం కేసీఆర్ మాటలు విని రెచ్చిపోతే అనవసరంగా ఖంగుతినడం ఖాయమని అంటున్నారు. గులాబీ నేతలు ఇప్పుడు ఐటీ ఈడీ దాడులు జరిగినా ఈ ఇస్యూను పెద్దగా తీసుకోవద్దని.. చెలరేగిపోవద్దని భావిస్తున్నారు.

రాబోయే యుద్ధానికి ప్రజలే సమర శంఖం పూరించాలి: షర్మిల

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన పాదయాత్రలో సీఎం కేసీఆర్‌నుద్దేశించి విమర్శలు చేశారు. 'నాయకుడంటే దార్శనికత ఉండాలి. ఈ గడ్డను ప్రేమించే మమకారం ఉండాలి. నమ్మిన వారికోసం బరితెగింపు ఉండాలి. ఇప్పుడు తెలంగాణలో ఆ పరిస్థితి లేదు.' అని పేర్కొన్నారు. షర్మిల ఆందోళన చేస్తుంటే మంగళవారం ప్రతాలు అంటూ హేళన చేసిన ఘటనలు ఉన్నాయన్నారు. తెలంగాణలో షర్మిల ప్రభంజనంలా మారబోతోందని, రాబోయే యుద్ధానికి ప్రజలే సమర శంఖం పూరించాలని కోరారు.

నిజామాబాద్ నగరంలో మరింతగా మౌలికవసతులు మెరుగు

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నిజామాబాద్ నగరంలో మౌలికవసతులను మరింతగా మెరుగుపరచడం, ప్రజలకు సౌకర్యవంతంగా అన్ని రంగాలను అభివృద్ధి పరిచి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడం అనే అంశాలపై ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రగతి భవన్ లో ఈ రోజు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

సత్వరమే పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా సీఎం పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీలు కవిత, వెంకటరామిరెడ్డి, కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యేలు బిగాల గణేశ్, జీవన్ రెడ్డి, రోహిత్ రెడ్డి, మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్ కుమార్, డైరక్టర్ సత్యనారాయణ, నిజామాబాద్ కలెక్టర్ నారాయణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ చిత్ర, నిజామాబాద్ జిల్లా పంచాయితీ రాజ్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, రెవిన్యూ, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మరో 20 సంవత్సరాల వరకు కెసిఆరే ముఖ్యమంత్రి

-మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్రంలో మరో 20 సంవత్సరాల వరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని ఽఖీూ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం తెలంగాణ భవన్ లో జరిగిన హైదరాబాద్ జిల్లా ఽఖీూ పార్టీ జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని చెప్పారు. పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తల గౌరవాన్ని పెంపొందించే విధంగా ఽఖీూ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం లభిస్తుందని, వివిధ పదవులలో అవకాశం కల్పించి తగిన గౌరవాన్ని కల్పిస్తుందని అన్నారు. ఽఖీూ ను జాతీయ పార్టీగా ప్రకటించడంతో ఽఏఖ లో భయాందోళన మొదలైందని, అందుకోసమే అనేక రకాల కుయుక్తులు పన్నుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నాం కదా అని కేంద్రంలోని ఽఏఖ ప్రభుత్వం తన వద్ద ఉన్న వ్యవస్థలతో భయాందోళనలకు గురి చేసే ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తారు. మీ తాటాకు చప్పుళ్ల కు భయపడంబోమని, మిమ్మల్ని ప్రజాక్షే త్రంలో దోషులుగా నిలబెట్టే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. అన్ని నియోజకవర్గాలలో ఽఖీూ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఽఖీూ పార్టీని గెలిపిస్తాయని, తిరిగి అధికారంలోకి వస్తామని అన్నారు. తాము ఏం చేశామో ప్రజలకు చెప్పగలమని, మీరేం చేశారో చెప్పే ధైర్యం ఽఏఖ నేతలకు ఉందా? అని ప్రశ్నించారు. ఈ సమా వేశంలో హోంమంత్రి మహమూద్ అలీ, ఓఒఅలు ప్రభాకర్ రావు, సురభి వాణి దేవి, ఓఒం లు మాగంటి గోపినాద్, ముఠా గోపాల్, దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, సాయన్న, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఽఖీూ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్ లు రావుల శ్రీధర్ రెడ్డి, గజ్జెల నగేష్, నాయకులు దాసోజు శ్రవణ్, మాజీ ఓఒఅ శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రసన్న, పలు నియోజకవర్గాలకు చెందిన పార్టీ ఇంచార్జి లు, కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

భారత రిపబ్లిక్ దినోత్సవానికి రానున్న ఈజిప్టు దేశాధ్యక్షుడు

న్యూ డిల్లీ నవంవర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జనవరి 26న జరిగే భారత రిపబ్లిక్ దినోత్సవానికి ఈసారి ఈజిప్టు దేశాధ్యక్షుడు రానున్నారు. ఈ మేరకు భారత రిపబ్లిక్ దినోత్సవాలకు హాజరు కావాలని మన దేశం ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్ సిసిని ఆహ్వానించింది. ఈ మేరకు అక్టోబర్లో ఈజిప్టులో పర్యటించిన భారత విదేశాంగ మంత్రి జైశంకర్.. ఆ దేశ అధ్యక్షుడిని రిపబ్లిక్ దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. కాగా ఈజిప్టు అధ్యక్షుడు భారత్ రిపబ్లిక్ డే ఉత్సవాలకు హాజరైతే.. ఆ దేశ అధ్యక్షుడు భారత్ రిపబ్లిక్ డే ఉత్సవాలకు హాజరు కావడం ఇదే తొలిసారి అవుతుంది. కాగా కరోనా విజృంభణతో 2021 2022ల్లో భారత్ రిపబ్లిక్ డే ఉత్సవాలకు విదేశీ అతిథులు ఎవరినీ ఆహ్వానించలేదు. భారత్ రిపబ్లిక్ డే ఉత్సవాలకు విదేశాల అధ్యక్షులు ప్రధానులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించే ఆనవాయితీ ఎన్నో ఏళ్లుగా వస్తోంది. ఇప్పటివరకు వివిధ దేశాల అధ్యక్షులు ప్రధానులు భారత్ రిపబ్లిక్ డే ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా వచ్చిన సంగతి తెలిసిందే. కాగా ఈసారి ఈజిప్టు అధ్యక్షుడిని ముఖ్య అత్యిథిగా ఆహ్వానించడం వెనుక చాలా కారణాలు ఉన్నాయని చర్చ జరుగుతోంది. ఈజిప్టుతో మొదటి నుంచి భారత్కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. భారత్కు లానే ఈజిప్టుకు సైతం పురాతన నాగరికతలు ఉన్నాయి. అలీన దేశాల కూటమిలో మొదటి నుంచి ఈజిప్టు భాగస్వామిగా ఉంది. ముఖ్యంగా చమురు సహజవాయువు వ్యాపారం ప్రపంచంలోనే ఎక్కువగా సూయజ్ కాలువ ద్వారా జరుగుతుంది. ఈ సూయజ్ కాలువ ఈజిప్టు కిందనే ఉంది. భారతదేశ అవసరాలకు చమురు ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సూయజ్ కాలువను దిగ్బంధిస్తే భారత్కు చమురు దిగుమతులు ఆగిపోతాయి. అదేవిధంగా ఆఫ్రికాలో ముఖ్య పర్యాటక దేశంగా ముఖ్య దేశాల్లో ఒకటిగా ఈజిప్టు ఉంది. ప్రపంచంలోనే అతి పొడవైన నది నైలు ఆ దేశంలోనే ప్రవహిస్తోంది. ఇక ఈజిప్టులో ముఖ్య పర్యాటక ప్రదేశం పిరమిడ్లను సందర్శించానికి ఏటా కొన్ని లక్షల మంది భారతీయులు ఈజిప్టు వెళ్తుంటారు.

ఈ నేపథ్యంలోనే ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్ సిసిని భారత్ రిపబ్లిక్ డే ఉత్సవాలకు ఆహ్వానించింది.

రాజాసింగ్ పార్టీ మారానున్నారా?:కార్యకర్తల్లో కలకలం..

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ బీజేపీలో ఫైర్ బ్రాండ్ నాయకుడు ఘోషామహల్ ఎమ్మెల్యే విషయం ఆసక్తిగా మారింది. వివాదాస్పద వ్యాఖ్యలతో జైలుపాలైన రాజాసింగ్ ఎట్టకేలకు బెయిల్తో బయటకు వచ్చారు. అయితే ఆయనను పార్టీ నాయకులు పట్టించుకోలేదు. బీజేపీ అధిష్టానం ఆయనపై వేసిన సస్పెన్షన్ వేటును కొనసాగిస్తూనే ఉంది. దీంతో రాజాసింగ్ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండాలనే దానిపై ఆలోచనలో పడ్డారని బీజేపీలోని రాజాసింగ్ మద్దతు వర్గం చెబుతోంది. ఇటీవల మర్రి శశిధర్ రెడ్డి.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన సందర్భంలో రాజాసింగ్ గురించి చర్చించారని అంటున్నారు. రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను అమిత్ షా కూడా తప్పుపట్టారని సమాచారం. రాజాసింగ్పై రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ సానుకూలంగా ఉన్నప్పటికీ సస్పెన్షన్పై అధిష్టానం సహా రాష్ట్రానికే చెందిన కొందరు నాయకులు పట్టు వీడడం లేదని తెలుస్తోంది. దీంతో ఇప్పట్లో దీనిని ఎత్తేసే అవకాశం లేదని తెలుస్తోంది. మరోవైపు.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కొన్నాళ్ల కిందట రాజాసింగ్ భార్య కలిశారు. ఆయనపై సస్పెన్షన్ వేటు ఎత్తేయాలని కోరారు. ఇక అంతకుముందే రాజాసింగ్ పార్టీకి పూర్తి స్థాయిలో వివరణ కూడా ఇచ్చారు. అయితే రాజాసింగ్పై బీజేపీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొంతమంది బీజేపీ నేతలతో రాజాసింగ్ కు విభేదాలున్నాయి. అదే ఇప్పుడు రాజాసింగ్కు పార్టీకి మధ్య అగాధం పెంచుతున్నాయి. కేంద్రంలోనూ రాజాసింగ్కు మద్దతుగా నిలిచే వారు ఉన్నప్పటికీ బహిరంగంగా బయటకు రాలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్ పార్టీ మార్పు ఖాయమనే ప్రచారం ఊపందుకుంది. ఇదిలావుంటే రాజాసింగ్ ప్రస్తుతం తన నియోజకవర్గంలో పని చేసుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. బీజేపీ తనపై వేటు తొలగించని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండాలన్న దానిపై సన్నిహితులతో మాట్లాడుతున్నారు. వచ్చే ఎన్నికల నాటికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగాలా?. బీజేపీకి వ్యతిరేకం కాకుండా సొంతంగా ఒక కొత్త వేదిక ఏర్పాటు చేసుకోవాలా అన్న దానిపై తర్జనభర్జన పడుతున్నట్టు తెలిసింది. అయితే ఆయన వేరే పార్టీలో చేరడం ఖాయమని అంటున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

జి హెచ్ఎంసి ఆధ్వర్యంలో ముమ్మరంగా ఓటరు నమోదు ప్రక్రియ

హైదరాబాద్ నవంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా శని ఆదివారం హైదరాబాద్ నగరం లో ముమ్మరంగా ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగింది. రాంనగర్ లోని జెవి పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లలో జి హెచ్ఎంసి (ఆర్సి)రిసోర్స్ పర్సన్ తారా నేతృత్వం లో ఓటరు నమోదు ప్రక్రియ కోన సాగింది. ఓటర్లకు తగిన సలహాలు చేస్తూ కొత్త ఓటర్లను నమోదు చేసారు. చేస్తు 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఫారం 6 ద్వారా ప్రత్యేక ఓటరుగా తమ పేరును నమోదు చేసారు.. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులను, దివ్యాంగులను ట్రాన్స్జెండర్ లను ఓటర్లుగా నమోదు చేసారు. ఈ కార్యక్రమం లో వాణి రెడ్డి,గురుదీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పాక్కుంటూ పాదయాత్ర చేసినా టీడీపీని అధికారంలోకి రాదు :మంత్రి అమర్నాథ్

అమరావతి నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్రంలో ఏ సమస్య ఉందని నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. లోకేష్ 4 వేల కిలోమీటర్లు కాదు.. 40 వేల కిలోమీటర్లు పాక్కుంటూ పాదయాత్ర చేసినా టీడీపీని అధికారంలోకి తీసుకురాలేరని మంత్రి అమర్నాథ్ తీవ్ర విమర్శలు చేశారు. మూడు రాజధానులపై పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ హాట్ కామెంట్స్ చేశారు. మూడు రాజధానులకు ప్రజలందరి మద్దతు ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఇప్పటికే మూడు రాజధానులకు అనుకూలంగా తీర్మానాలు చేశారని మంత్రి అమర్నాథ్ గుర్తు చేశారు. విశాఖపట్నంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మూడు రాజధానులకు అనుకూలంగా తీర్మానం చేసింది. అనంతరం మీడియాతో మాట్లాడిన అమర్నాథ్ మూడు రాజధానుల బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెడతామన్నారు. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని చెప్పడం విశేషం. లోకేష్ పాకుతూ పాదయాత్ర చేసినా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పాదయాత్రపై పేటెంట్ ఒక్క వైఎస్సార్ కుటుంబానికే ఉంటుందని అమర్నాథ్ చెప్పారు. రాష్ట్ర ప్రజలకు భరోసా ఇవ్వడానికి అవినీతి ప్రభుత్వంపై సమర శంఖం పూరించడానికి వైఎస్ రాజశేఖరరెడ్డి జగన్మోహన్రెడ్డిలు పాదయాత్ర చేశారని మంత్రి అమర్నాథ్ గుర్తు చేశారు జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ల తర్వాత కూడా ప్రజాప్రతినిధులు గ్రామాలకు వెళ్లి తలెత్తుకు తిరుగుతున్నారన్నారని తెలిపారు. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని వెల్లడించారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పే ధైర్యం

యునెస్కో అవార్డుకు ఎంపికైన దోమకొండ కోట



దోమకొండ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : కామారెడ్డి జిల్లాలోని దోమకొండ కోట యునెస్కో అవార్డు కు ఎంపికైంది. ఆసియా ఖండంలోని ఆరు దేశాల నుంచి పలు చారిత్రాత్మక కట్టడాలతో పాటు మరికొన్ని ప్రాజెక్టులు ఈ అవార్డుకు ఎంపిక కాగా భారతదేశంలోని తెలంగాణ లో రెండు చారిత్రాత్మక కట్టడాలకు యునెస్కో అవార్డు దక్కాయి. ఇందులో ఒకటి కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండల కేంద్రంలోని దోమకొండ కోట కాగా హైదరాబాద్ లోని కుతుబ్‌షాహి టుంబ్స్ కాంప్లెక్‌లోని మెట్లబావిని యునెస్కో అవార్డుకు ఎంపిక చేశారు. 2022 సంవత్సరానికి గాను ఆసియా-పసిఫిక్ అవార్డ్ ఫర్ కల్చరల్ హెరిటేజ్ కన్జర్వేషన్ అవార్డుకు వివిధ దేశాల నుంచి మొత్తం 287 ప్రతిపాదనలు రాగా అందులో ఆరు దేశాలకు చెందిన 13 ప్రాజెక్ట్‌లను యునెస్కో ఎంపిక చేసింది. దోమకొండ కోట ప్రైవేటు నిర్మాణమైనప్పటికీ సాంస్కృతిక స్థలంగా విజయవంతంగా పునరుద్ధరించిన నేపథ్యంలో యునెస్కో అవార్డుకు ఎంపికైనట్లు దోమకొండ కోట ట్రస్ట్ సభ్యులు వెల్లడించారు. దోమకొండ కోట 18వ శతాబ్దంలో కామినేని వంశస్థులు నిర్మించారు. సుమారు 39 ఎకరాల 20 గుంటల విస్తీర్ణంలో ఈ కోట నిర్మాణం ఉంది. ఈ కోటలో అద్దాల మెడ, రాజభవనం, అశ్వసాలు, బుర్జులతో పాటు 400 సంవత్సరాల క్రితం నిర్మించిన అతి పురాతనమైన శివాలయం ఉంది. ప్రస్తుతం ఈ కోట నిర్వహణ మొత్తం కామినేని అనిల్‌కుమార్ చేపడుతున్నారు. కామినేని అనిల్‌కుమార్, మెగాస్టార్ చిరంజీవికి వియ్యంకుడు. చిరంజీవి కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు దోమకొండ కోటను పర్యాటక స్థలంగా పునరుద్ధరించారు. దోమకొండ కోటలో మెగా కుటుంబ సభ్యులు అప్పుడప్పుడు పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

ఘంటసాలకు భారతరత్న ప్రకటించాలి

-కేంద్ర ప్రభుత్వానికి పలు సంస్థల విజ్ఞప్తి

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఘంటసాలకు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' ప్రకటించాలని పలువురు వక్తలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఘంటసాల శత జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆది లీల ఫౌండేషన్, మాతృ దేవోభవ సత్సంగ్, గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ ,సాయిసి, సాయి భక్తుల సంయుక్త ఆధ్వర్యంలో గన్ ఫౌండ్రి సూర్యలోక్ కాంప్లెక్స్లో గల పీపుల్స్ ఎడ్యూకేషన్ ట్రస్ట్ ఆడిటోరియంలో ఘంటసాల గానవధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది లీల ఫౌండేషన్ చర్మెన్ ఆదినారాయణ మాట్లాడుతూ ఘంటసాలతన తన మధురమైన గొంతు తో యావత్ ప్రపంచ ప్రజలను మంత్రం ముగ్ధులను చేసారు అలాంతి మహోన్నత వ్యక్తీ కి'భారతరత్న' ఇవ్వడం సముచితమన్నారు., . కవి, గాయకుడు డాక్టర్ సయ్యద్ రహ్మతుల్లా ఘంటసాల గానవ ధానం చేశారు. న్యాయవాది హేమచలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మాతృదేవోభవ సత్సంగ్ అధ్య క్షుడు కేబీ శ్రీధర్, సాయి సి అధ్యక్షుడు కేఎన్ఎన్ రాజు, సంఘసేవకులు సుధాకర్, పలు సంస్థల ప్రతినిధులు తుపాకుల సమత, అరుణ, నేతాజీ తదితరులు హాజరయ్యారు.

ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జవహర్ రెడ్డి

అమరావతి నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఏపీ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా జవహర్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇప్పటి వరకు జవహర్ రెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్నారు. అలాగే టీటీడీ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారు. కాగా జవహర్ రెడ్డి నియామక ఉత్తర్వులు మరికొద్ది సేపట్లో వెలువడే అవకాశం ఉంది. రెండు, మూడు రోజుల్లో ఆయన పదవి బాధ్యతలు స్వీకరించే అవకాశమున్నట్లు సమాచారం. అసాధారణ స్థాయిలో ఇప్పటికే రెండుసార్లు పొడిగింపు పొందిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ పదవీకాలం ఈనెల 30వ తేదీతో ముగుస్తోంది. ఆయన 2021 అక్టోబరు 1న సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు. అదే ఏడాది నవంబరు 30తో ఆయన రిటైర్ అవుతున్నారు. అయితే... రాష్ట్ర ప్రభుత్వ వినతి మేరకు కేంద్రం ఆయన సేవలను మరో ఆరు నెలలు పొడిగించింది. ఈ ఏడాది మే 30 తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సమీర్ శర్మ పదవీకాలాన్ని మరో ఆరునెలలు పొడిగించాలని మరోసారి కేంద్రాన్ని కోరింది. అసాధారణ రీతిలో కేంద్రం ఈ ప్రతిపాదనను కూడా అంగీకరించింది. అంటే... ఈ నెలాఖరుతో ఆయన పదవీకాలం ముగియనుంది. సమీర్ శర్మను వదులుకోవడం ఇష్టంలేకో... మరో కారణంవల్లో 2023 నవంబరు వరకు ఆయన పదవీకాలం పెంచాలని కేంద్రాన్ని మరోసారి అడిగారు. కేంద్రం అందుకు అంగీకరించలేదు. ఇటీవల ఆయన ఆరోగ్యం కూడా సహకరించడం లేదు. దీంతో ఈ నెలాఖరుతో ఆయన పదవీ విరమణ ఖాయమైంది.

ఏపీలో రైతులకు డ్రోన్లపై శిక్షణ.. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విద్యాలయంలో తరగతులు

అమరావతి: నవంబర్ 28: రైతులకు డ్రోన్లపై శిక్షణ ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. గుంటూరులోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో ఈనెల 28 నుంచి ఎంపిక చేసిన రైతులకు డ్రోన్లపై శిక్షణా తరగతులు ప్రారంభం కానున్నాయి. వ్యవసాయరంగంలో పెట్టుబడి వ్యయాన్ని తగ్గించి నూతన ఆధునిక సాంకేతికతతో అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా డ్రోన్ల వినియోగం పెంచాలని కేంద్రం కార్యాచరణ రూపొందించింది.

దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 1961 రైతు భరోసా కేంద్రాల్లో డ్రోన్ల పై శిక్షణ ఇచ్చేందుకు రైతులను ఎంపిక చేసే ప్రక్రియను ప్రారంభించింది. 738 ఆర్బీకేల్లో ఇప్పటికే ఒక్కొక్క కేంద్రంలో అయిదుగురు రైతులతో గ్రూపులను ఏర్పాటు- చేయగా..మిగతా ఆర్బీకేల్లో డిసెంబరు 15 నాటికి ఎంపికలను పూర్తి చేయాలని నిర్ణయించింది.

డ్రోన్లపై శిక్షణలో భాగంగా రిమోట్ పైలట్ ట్రైనింగ్ కోర్సు (ఆర్పీటీసీ)కు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయానికి అన్ని అనుమతులు లభించగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన రైతులు సోమవారం నుంచి శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఐ) నిబంధనల మేరకు 18 నుంచి 65 సంవత్సరాల వయసు కలిగి అగ్రికల్చర్ ఇంజనీరింగ్ లో డిగ్రీ, డిప్లొమా, కనీసం ఇంటర్మీడియట్ విద్యార్హత ఉన్న వారిని ప్రాధాన్యతా క్రమంలో డ్రోన్ల పైలట్ శిక్షణకు ప్రభుత్వం ఎంపిక చేస్తుంది. శిక్షణ అనంతరం డీజీజీఐ సర్టిఫికేట్ అందచేయనుంది.

టీఆర్ ఎస్ ప్రతిపక్షం బీజేపీల మధ్య తెరమీదికి మరో వివాదం

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణలో అధికార టీఆర్ ఎస్ ప్రతిపక్షం బీజేపీలమధ్య మరో వివాదం తెరమీదికి వచ్చింది. బీజేపీ రాష్ట్ర చీఫ్ బండి సంజయ్ చేపట్టాల్సిన పాదయాత్రకు సీఎం కేసీఆర్ అనుమతి నిరాకరించడంతో ఇప్పుడు బీజేపీ నాయకులు సర్కారుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలో సోమవారం నుంచి బండి సంజయ్ ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభించాల్సి ఉంది. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు.. అంటూ పోలీసులు అనుమతి నిరాకరించారు. శాంతి భద్రతల కారణాల దృష్ట్యా పాదయాత్రకు అనుమతి నిరాకరించినట్లు చెప్పారు. ఇది వివాదానికి దారితీసింది. ఈ క్రమంలో ఐదో విడత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్(ఇప్పుడు జిల్లా)లో ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. ఇది సోమవారం ప్రారంభం కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఎంపీ సోయం బాపూరావు ఇటీవల పోలీసులను అనుమతి కోరారు. అయితే శాంతిభద్రతల కారణాల దృష్ట్యా పాదయాత్రకు అనుమతి నిరాకరించినట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ ధ్రువీకరించారు. అనుమతి ఇచ్చి ఉంటే.. బాసరలో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకపూజలు నిర్వహించి బైంసా నుంచి పాదయాత్ర ప్రారంభిస్తారని ప్రజా సంగ్రామ యాత్ర సహ ప్రముఖ్ టి. వీరేందర్ గౌడ్ వెల్లడించారు. డిసెంబర్ 15 లేదా 16వ తేదీ వరకు సాగే పాదయాత్రలో నిర్మల్ ఖానాపూర్ వేములవాడ జగిత్యాల చొప్పదండి మీదగా సాగి.. కరీంనగర్లో ముగింపు సభ ఉంటుందని తెలిపారు. కేసీఆర్ కుటుంబ అవినీతి నియంత పాలనకు వ్యతిరేకంగా బండి సంజయ్ ఇప్పటి వరకు 4 విడతలుగా పాదయాత్ర చేసి 13ఎంపీ 48అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు.. 21జిల్లాల్లో 1178కి.మీ సాగినట్లు వీరేందర్ గౌడ్ వివరించారు. పాదయాత్రతో అనేక మార్పులు సంభవించాయని.. రాష్ట్రంలో టీఆర్ఎస్కు ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమే అని సంకేతాలు వెలువడ్డాయని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు పాదయాత్రకు అనుమతి నిరాకరించడం.. రాజకీయ కుట్రలో భాగమేనని చెప్పారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమవుతామని చెప్పారు.

ఏపీలో నెక్స్ట్ స్టెప్ కుల రాజకీయాలు

-డిసెంబర్ 8న బీసీల కేంద్రంగా సీఎం జగన్ భారీ బహిరంగ సభ

అమరావతి నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీలో కుల రాజకీయాలు కొత్తకాదు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ కులాలకు ప్రాధాన్యం.. రాజకీయంగా వాటికి గుర్తింపుకూడా పెరిగిపోయింది. రెడ్డి సామాజిక వర్గం అంటే వైసీపీ కమ్మ వర్గం అంటే టీడీపీ కాపులు అంటే జనసేన. అన్నట్టుగా కొన్నాళ్లుగా ప్రచారం మరింత ఎక్కువగా కనిపిస్తోంది. ఇక ఇటీవల కాలంలో నాయకులు చేస్తున్న ప్రకటనలు కూడా అలానే ఉన్నాయి. అధికార పార్టీ కేవలం.. రెడ్డి వర్గానికే ప్రాధాన్యం ఇస్తోందనేటాక్ ఉంది. ఈ నేపథ్యంలో దీని నుంచి బయటపడేందుకు బీసీ వర్గాలకు చేరువ అయ్యేందుకు పార్టీ అధినేత సీఎం జగన్.. వచ్చే నెల 8న బీసీల కేంద్రంగా భారీ బహిరంగ సభకు రెడీ అయ్యారు. దీనిలో బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలనే నిర్ణయానికి ఆయన మొగ్గు చూపనున్నారు. ఇది రాజకీయంగా ప్రాధాన్యం సంతరించు కుంది. వచ్చే ఎన్నికల్లో బీసీలను తనవైపు తిప్పుకునేందుకు సీఎం జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీ వర్గాల్లోనూ చర్చసాగుతోంది. వాస్తవానికి సీఎం జగన్ వివిధ బీసీ వర్గాలకు సంబంధించి 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసినా.. వాటికి కేవ లం చైర్మన్ పదవులు మాత్రమే కేటాయించారు తప్ప నిధులు ఇవ్వడం లేదు. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల్లో ఆయా వర్గాలకు మేలు జరుగుతోందని ప్రభుత్వం చెబుతోంది. సో.. ఇది పార్టీకి మేలు చేసే పరిస్థితి లేదని గుర్తించిన జగన్.. ఇప్పుడు బీసీలతో భేటీకి రెడీ అవుతున్నారు. దీంతో ఇతర పార్టీలు కూడా కుల సమీకరణల దిశగా అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే జనసేన అధినేత పవన్.. తూర్పు కాపులతో వరుస సమావేశాలు నిర్వహించారు. కీలకమైన కాపు వర్గాన్ని వదులుకోకుండా.. ఇతర వర్గాల వారు దూరం కాకుండా పవన్ జగ్రత్తలు తీసుకుంటున్నట్టు కనిపిస్తోంది. ఇక చంద్రబాబు కూడా కులాల వారిగా సమావేశాలు నిర్వహించాలని అనుకున్నా.. జిల్లాల పర్యటనల్లో వాటిని నిర్వహించాలని భావిస్తున్నారు. సో.. మొత్తానికి ఏపీలో ఈ కుల పాలిటిక్స్ ఎవరికి మేలు చేస్తాయో లేక ఎవరికి వారే ప్రయోజనం పొందుతారో చూడాలి.

స్వచ్ఛమైన ఇంధనాన్ని సరఫరా చేయాలన్న లక్ష్య సాధన కోసం 300 మెగావాట్ల చిన్న మాడ్యులర్ రియాక్టర్ల అభివృద్ధికి ప్రాధాన్యత.. కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, నవంబర్ 28:స్వచ్ఛమైన ఇంధనాన్ని సరఫరా చేయాలన్న లక్ష్య సాధన కోసం 300 మెగావాట్ల చిన్న మాడ్యులర్ రియాక్టర్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూ శాస్త్ర, సిబ్బంది వ్యవహారాలు, పెన్షన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. చిన్న మాడ్యులర్ రియాక్టర్ల పై ఈరోజు నీతి ఆయోగ్, అణుశక్తి విభాగం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడారు. క్లిష్టమైన చిన్న మాడ్యులర్ రియాక్టర్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశంలో అభివృద్ధి చేసే అంశంపై ప్రైవేటు రంగం, అంకుర సంస్థలు దృష్టి సారించాలని డాక్టర్ జితేంద్ర సింగ్ సూచించారు. వాణిజ్య పరంగా చిన్న మాడ్యులర్ రియాక్టర్లను అభివృద్ధి చేసే అంశంలో సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, నిధులు కీలక అంశాలుగా ఉంటాయని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

వాతావరణ సమతుల్యత రక్షణ కోసం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రూపొందించిన ప్రణాళిక అమలులో భాగంగా స్వచ్ఛమైన ఇంధన వనరుల నరఫరాకు భారతదేశం కట్టుబడి ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. దీనిలో భాగంగా స్వచ్ఛమైన వనరుల అన్వేషణ సాగుతున్నదని అన్నారు.

2070 నాటికి కర్బన ఉద్గారాలను పూర్తిగా తగ్గించడానికి శిలాజ రహిత ఇంధన వనరులను ఎక్కువగా ఉపయోగించి ఇంధన ఉత్పత్తి సాగిస్తున్నామని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. అణు ఇంధనాన్ని ఎక్కువగా ఉపయోగించడం ద్వారా కర్బన ఉద్గారాల విడుదలను తగ్గించడానికి అవకాశం ఉంటుందన్నారు. స్వచ్ఛమైన ఇంధనాన్ని సరఫరా చేసే అంశంలో కేవలం భారతదేశంలో మాత్రమే కాకుండా యావత్తు ప్రపంచంలో అణు ఇంధన ప్రాధాన్యత పెరుగుతుందని పేర్కొన్నారు.

సులువుగా రవాణా చేయడానికి వీలుగా ఉండే 300 మెగావాట్ల చిన్న మాడ్యులర్ రియాక్టర్ల నుంచి తక్కువ మోతాదులో కర్బన ఉద్గారాల విడుదల తక్కువగా ఉంటుంది. సాధారణ అణు రియాక్టర్లను వాటిని ఏర్పాటు చేస్తున్న ప్రాంతంలో నిర్మించాల్సి ఉంటుంది. అయితే, చిన్న మాడ్యులర్ రియాక్టర్లను కర్మాగారాల్లో నిర్మించి సులువుగా తరలించవచ్చు. నిరంతర సురక్షిత ఇంధన సరఫరా, పరిశ్రమల్లో ఉద్గారాల విడుదలను తగ్గించడం లాంటి రంగాల్లో చిన్న మాడ్యులర్ రియాక్టర్ల పాత్ర కీలకంగా ఉంటుంది. భారీ అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలతో పోల్చి చూస్తే చిన్న మాడ్యులర్ రియాక్టర్లు సురక్షితంగా ఉంటాయి. వీటి పనితీరు కూడా సులభంగా ఉంటుంది.

దేశంలో పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడానికి అనేక చర్యలు చేపట్టామని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. చైనా, యూరప్ మరియు అమెరికా దేశాల తర్వాత ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన వనరుల వ్యవస్థాపిత సామర్థ్యంలో భారతదేశం 4వ స్థానంలో ఉందని వివరించారు. ఈ చర్యలు ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఉన్నాయని అన్నారు. దీని ద్వారా ప్రపంచ విలువ గొలుసుకు భారతదేశం గణనీయమైన విలువను జోడించగలుగుతుందని అన్నారు.

ప్రపంచ జనాభాలో 17% జనాభా కలిగి ఉన్న భారతదేశం గత దశాబ్దంలో ప్రాథమిక ఇంధన రంగంలో 4% వృద్ధిని నమోదు చేసింది. ఇది ప్రపంచ వృద్ధి రేటు 1.3% కంటే దాదాపు రెట్టింపు. అయితే, చారిత్రక ప్రమాణాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతున్న ఉద్గారాల్లో భారతదేశ వాటా 5% కంటే తక్కువగా ఉంది.

ఇఫి-53లో 'క్లింటన్'- బెదిరింపుల నుండి అండగా నిలుస్తాడు, హృదయాలను గెలుచుకున్నాడు

న్యూఢిల్లీ, నవంబర్ 28:"ఇంతకుముందు నన్ను బోర్డింగ్ స్కూల్‌కి పంపినందుకు నా తల్లిదండ్రులపై కోపంగా ఉండేవాడిని, ఇప్పుడు అది నా సినిమా చేయడానికి నాకు సహాయపడినందుకు నేను కృతజ్ఞుడను.", దర్శకుడు పృథ్వీరాజ్ దాస్ గుప్తా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) 53వ ఎడిషన్‌లో జరిగిన 'ఇఫి టేబుల్ టాక్స్' సెషన్‌లో మాట్లాడుతూ అన్నారు. తన చిత్రం, క్లింటన్ పశ్చిమ బెంగాల్‌లోని కాలింపాంగ్‌లోని బోర్డింగ్ స్కూల్‌లో తన స్వంత అనుభవాల నుండి ప్రేరణ పొందింది.

10 ఏళ్ల క్లింటన్ పాఠశాల రౌడీకి ఎదురుగా నిలబడి చూపిన దయ, ధైర్యం గురించిన చిత్రం ఇది. పిల్లలు ప్రపంచాన్ని ఎలా చూస్తారు, దానికి ప్రతిస్పందించే పాఠం. క్లింటన్ ఇఫి 53లో ఇండియన్ పనోరమా విభాగంలో భాగమైన నాన్-ఫీచర్ ఆంగ్ల భాషా చిత్రం.

దర్శకుడు పృథ్వీరాజ్ దాస్ గుప్తా మాట్లాడుతూ, "ఈ కథను నేను మాత్రమే చెప్పగలిగాను, ఇది నా వాస్తవికత కాబట్టి, ఈ కథకు నేను ప్రామాణికతను తీసుకురాగలను." ఇది ఇఫీ లో దర్శకుని రెండవ ప్రదర్శన, ఎందుకంటే అతని మొదటి చిత్రం కూడా ఇఫీ మునుపటి ఎడిషన్‌లో ప్రదర్శించారు.

ఈ చిత్రాన్ని పాఠశాలల్లోనే కాకుండా వయోజన ప్రేక్షకులు చూడగలిగే వేదికల వద్ద కూడా ప్రదర్శించాలని తాను భావిస్తున్నట్లు ఆయన చెప్పారు పెద్దలు ఈ చిత్రాన్ని చూడటం ముఖ్యమని, పిల్లలు ఎలా ప్రవర్తిస్తారో ఇతర పిల్లల చిత్రాలను అర్థం చేసుకోవాలని సూచించారు. వారు చేస్తారు. తరచుగా పెద్దలు పిల్లల సమస్యలను కొట్టివేస్తారు, పిల్లలకు చిన్న విషయాలు ఎంత ముఖ్యమైనవో, వారు వారిపై చూపే ప్రభావాన్ని అర్థం చేసుకోలేరు. క్లింటన్‌తో అతను పిల్లల అమాయకత్వాన్ని తెరపై బంధించాలని, లింపాంగ్‌లో తన చిన్ననాటి జ్ఞాపకాలను కూడా గుర్తుచేసుకోవాలని ఆశిస్తున్నాడు.

ఏపీ హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే

-రాజధానిపై జగన్ ప్రభుత్వానికి ఊరట!

అమరావతి నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అమరావతి రాజధాని వ్యవహారంలో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లిన జగన్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. గతంలో హైకోర్టు ఇచ్చిన పలు ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఆరు నెలల్లో రాజధానిని నిర్మించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై జగన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై తాజాగా సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఆరు నెలల కాల పరిమితితో రాజధాని పూర్తి చేయాలన్న ఏపీ హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

హైకోర్టు ఏమైనా టౌన్ ప్లానరా? అని ప్రశ్నించింది. ఆరు నెలల్లో నిర్మాణం చేయాలని మీరు (హైకోర్టు) ఎలా చెబుతారు?.. మీరే ప్రభుత్వమైతే అక్కడ ప్రభుత్వం ఎందుకు? అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అభివృద్ధి ఎలా చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కదా? అని సుప్రీంకోర్టు నిలదీసింది. హైకోర్టు ఆరు నెలల్లో రాజధానిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం ద్వారా ఈ విషయంలో తన పరిధిని అతిక్రమించింది అని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. హైకోర్టు ప్రభుత్వంలా వ్యవహరిస్తోందా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకరిస్తే ఎలా? అని నిలదీసింది. రాజధాని ఇదే ప్రాంతంలో ఉండాలని ఒక రాష్ట్రాన్ని ఆదేశించలేమని కీలక వ్యాఖ్యలు చేసింది. ఒకే ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్రానికి చెప్పలేం అని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన కోర్టు.. తదుపరి విచారణ జనవరి 31కి వాయిదా వేసింది. అయితే రాజధానిని ఆరు నెలల్లో పూర్తి చేయాలన్న హైకోర్టు ఆదేశాలపైనే సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. రాజధానిపై చట్టం చేసే అధికారం అసెంబ్లీకి లేదనే హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వకపోవడం గమనార్హం. దీనిపై స్టే ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కాగా ఏపీ ప్రభుత్వం తరఫున మాజీ అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్ నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. రాజధాని ప్రాంత రైతుల తరఫున సీనియర్ న్యాయవాది శ్యాందివాన్ వాదించారు. న్యాయమూర్తులు జస్టిస్ కేవీ జోసెఫ్ బీవీ నాగరత్నంల ధర్మాసనం ఈ కేసును విచారించింది. హైకోర్టు స్టే ఇచ్చిన ఏడు అంశాలపై స్టే ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం తరఫున న్యాయవాదులు కోరగా సుప్రీంకోర్టు కేవలం రాజధానిని ఆరు నెలల్లో పూర్తి చేయాలన్న హైకోర్టు ఆదేశాలపైన మాత్రమే స్టే ఇచ్చింది. మిగతా అంశాలపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది.

ఎన్టీఆర్ జిల్లా ప్రప్రథమ ప్రత్యేక న్యాయమూర్తికి ఘన సత్కారం

విశాఖపట్నం నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);విశాఖపట్నం బీచ్ రోడ్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం విచ్చేసిన ఎన్టీఆర్ జిల్లా ప్రప్రదమ ప్రత్యేక న్యాయమూర్తి దేవు నరసింహారావు గారిని ఘనంగా సన్మానించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ విశాఖ జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డబ్బిర్ కుమార్ స్వామి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి వారణాసి అన్నాజీ రావు గారు విగ్నేష్ రూపింగ్ సిస్టం ఎండి విగ్నేష్ గారు బిసి యువజన సంఘం కట్టుమళ్ళ అనీలు మా రాజేష్ ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ గారిని బీసీ నేతలు ఘనంగా సన్మానించారు

బస్సు యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి

ఖమ్మం, నవంబర్ 28: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వ సహకారంతో బ్రహ్మకుమారిస్ వారు చేపట్టిన దివ్యాంగుల సమానత్వం పరిరక్షణ, సాధికారత ప్రచార కార్యక్రమాన్ని హైదరాబాద్ లోని మంత్రుల నివాస సముదాయం వద్ద లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, వసంత లక్ష్మి దంపతులు. అనంతరం ప్రచార బస్సు యాత్రను జెండా ఊపి వారు ప్రారంభించారు.

రాజ్యాధికారం ద్వారానే బడుగుబలహీన వర్గాల మనుగడ

-శివసేన్ తెలంగాణ రాష్ట్ర ప్రధన కార్యదర్శి సుదర్శన్

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్); హైదరాబాద్ లోని నల్లకుంట శతాబ్ది భవనం లో శివసేన్ రాష్ట్ర ప్రధన కార్య దర్శి ఏ సుదర్శన్ అధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే132వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శివసేన తెలంగాణ ముఖ్యఅతిథులుగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సుదర్శన్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ఉద్యమాలను ముందుకు నడిపే సమయం ఆసన్నమైందని బడుగుబలహీన వర్గాల వారికి రాజ్యాధికారం వస్తేనే మనుగడ ఉంటుందని లేని పక్షంలో జాతులే అంతరించే ప్రమాదం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత. అతను కులం పేరుతో తరతరాలుగా,అన్నిరకాలుగా అణచివేతకు గురి?న బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు. అతను భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన రైతు సంఘం నాయకులు

విజయవాడ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ను రైతు సంఘం నాయకులు కలిశారు. రాష్ట్రంలో జరిగే భూ సర్వే

గ్రీవెన్స్ డే దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

ఖమ్మం, నవంబర్ 28: (నేటినిజం ప్రతినిధి): గ్రీవెన్స్ డే సమర్పించిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే ను పురస్కరించుకుని జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ తో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం సువర్ణాపురం గ్రామానికి చెందిన ఎస్కె. మీరాబీ, తన భర్త కరోనాతో మరణించినట్లు, తనకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం మంజూరుకు కోరగా, జిల్లా వైద్య ఆరోగ్యాధికారిని విచారణ చేసి, తగుచర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామం నుండి నాగలక్ష్మి, సత్యవతి, విజయలక్ష్మి, మాధవి లు తమకు దళితబంధు పథకం క్రింద షీప్ యూనిట్లు మంజూరు అయినట్లు, ఇంతవరకు గ్రౌండింగ్ చేయలేదని, గ్రౌండింగ్ చేయాలని కోరగా, అదనపు కలెక్టర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారికి చర్యలకై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం నుండి రాయల వెంకటయ్య, సర్వే నెం. 192 లో చట్ట విరుద్ధంగా పాస్ పుస్తకాలు జారీచేసారని, విచారణ చేసి తగుచర్యలకు కోరగా, ఖమ్మం రూరల్ తహసీల్దార్ ను తగుచర్యలకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ముదిగొండ మండలం వనంవారి కృష్ణాపురం నుండి వనం కృష్ణకాంత్ కోదాడ-ఖమ్మం 365ఏ జాతీయ రహదారి నిర్మాణం పేరుతో మండలంలోని వనరుల దోపిడీ చేస్తున్నట్లు తగు చర్యలకై కోరగా, నేషనల్ హైవే వారిని ఇట్టి విషయమై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వేంసూరు మండలం రాయుడుపాలెం నుండి సిహెచ్. రాధారాణి అంగన్వాడీ ఆయా పోస్టులో నియామకం గురించి కోరగా, జిల్లా సంక్షేమ అధికారిని పరిశీలనకై ఆమె ఆదేశించారు. కామేపల్లి మండలం ఉట్కూరు నుండి ఎస్కె ఖాసిం, గ్రామంలోని మసీదుకు సంబంధించి వివరాలు కోరగా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిని తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం ఆప్తాల్మిక్ అసిస్టెంట్ ఆప్టోమెట్రిస్ట్ అసోసియేషన్ వారు, మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేసిన ఆప్టామ్స్ ను రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా దరఖాస్తు ద్వారా కోరగా, జిల్లా వైద్య ఆరోగ్యాధికారిని పరిశీలించి, తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సుందరయ్య నగర్ నుండి తోట నాగమ్మ తన ఇంటి ప్రక్క రెండు ఖాళీ ప్లాట్లు చెత్త చెదారం తో నిండివున్నాయని శుభ్రం చేయించుటకు కోరగా, మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కు వెంటనే చర్యలకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శాఖల వారిగా పెండింగ్ గ్రీవెన్స్ లను సమీక్షించారు. గ్రీవెన్స్ లను త్వరితగతిన పరిష్కరించాలని, గ్రీవెన్స్ వెబ్ సైట్ లో దరఖాస్తుల పరిష్కారం ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డ్రైవర్ లకు రూ.10 లక్షల ప్రమాద బీమా : పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, నవంబర్ 28:డ్రైవర్ లందరికీ సొంత ఖర్చులతో పది లక్షల రూపాయల ప్రమాద బీమా పాలసీలు చేయిస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రకటించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన రహదారి భద్రత అవగాహన సమావేశంలో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో డ్రైవర్లు మృత్యువాత పడడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. డ్రైవర్లు అందరికీ పోస్ట్ ఆఫీస్ లో సొంత ఖర్చులతో పది లక్షల రూపాయలు బీమా చేయిస్తానన్నారు.

ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్ లపై ఉందన్నారు. రవాణా శాఖ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. అతివేగంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వము డ్రైవర్ లకు విద్యార్హత లేకున్నా లైసెన్సులు అందిస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఆటోలకు రవాణా పన్నులు రద్దు చేశారన్నారు. గ్రీన్ టాక్స్ భారీగా తగ్గించారన్నారు. రోడ్డు పై వాహనాలు నిలపడం వల్ల వెనక నుండి ఢీకొని ప్రమాదాలు జరిగి వాహనదారులు మృత్యు వాత పడుతున్నారన్నారు. బస్ డ్రైవర్లు రోడ్ మధ్యలో బస్ లు నిలపడం మానుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈశ్రం చేయించుకోవాలని, దీని వల్ల ప్రమాదాలు జరిగినపుడు భీమా లభిస్తుందన్నారు. పోస్ట్ ఆఫీస్ లో మంచి భీమా పాలసీలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి రూపేష్, ఎసిపి సారంగపాణి, సిఐలు అనిల్ కుమార్, ప్రదీప్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు రమాకాంత్, రవాణా శాఖ అధికారి రంగారావు, జడ్పిటిసి రామ్మూర్తి, ఎంపీపీ స్రవంతి శ్రీనివాస్, అజీజ్ తోపాటు రవాణా, కార్మిక పోస్టల్ శాఖ అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్ర ఫ్లెక్సీలు దగ్ధం చేసిన తెరాసా నాయకులు..

వరంగల్,నవంబర్ 28:వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్ర ఫ్లెక్సీలు తెరాసా నాయకులు దగ్ధం చేశారు. గోబ్యాక్ షర్మిల అని నినాదాలు చేస్తున్న వారిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో ఎంపిపి విజేందర్, సర్పంచ్ కుమార స్వామి, నాయకులు చెన్నారెడ్డి ఉన్నారు.

వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలంలో షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్రలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. షర్మిల బస చేసే ఏసీ బస్సును గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి దగ్ధం చేసే ప్రయత్నం చేశారు. ఇది గమనించి బస్సులో ఉన్న సిబ్బంది మంటలను గమనించి ఆర్పి వేశారు. షర్మిల పాదయాత్రలో ఈ ఘటనతో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటన పట్ల వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. పోలీసులు దుండగులను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పరిచయ వేదికలే వివాహ బంధాలకు సోపానం

- అఖిల భారత పద్మశాలి మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమృతం రామచందర్

హైదరాబాద్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అఖిల భారత పద్మశాలి మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 685/2018) ఆధ్వర్యం లో పెళ్ళికాని యువతి యువకుల కోసం వధూవరుల పరిచయ వేదిక వనస్థలిపురం లోని కర్నాటి గార్డెన్ లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమృతం రామచందర్ నేత మాట్లాడుతూ పరిచయ వేదికల మూలంగా పెళ్ళికాని యువతి యువకులకు పెళ్లిళ్ళు కుదురుతున్నయన్నారు. ఉద్యోగాలలలో ఉండటం, ఉన్నత చదువులు చదవడం జాతకాలు కుదుకపోవడం ఒకపక్కనే ఆర్థికంగా ఎదుగలేదన్న బాధతో వివాహాలు ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. అలాంటి వారి కోసం ఈ వేదికలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. మన ఆలోచన విధానాలను మార్చాలి జాతకాల జోలికి పోకుండా, కుటుంబం చూసి చేసుకోవాలని సూచించారు.ఈ రోజు జరిగిన వేదికలో 100 ప్రొఫైల్స్ రావడం జరిగిందని, అమ్మాయిలు ఎక్కువమంది భాగస్వాములు రావడం విశేషమన్నారు. ఈ కార్యక్రమానికి బొమ్మ నరేందర్ వాఖ్యాత గా వ్యవహరించారు. ఈ కార్యక్రమమం లోప్రధాన కార్యదర్శి బొమ్మ కర్ణాకర్ సాయి,ఉపాధ్యక్షుడు గడ్డం శంకర్,ఉపాధ్యక్షుడు దుస్సా శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మధునాల శ్రీలత,గౌరవ అధ్యక్షుడు బొమ్మ నరేందర్,ఉపాధ్యక్షులు పొట్టబత్తిని పద్మావతి, కన్వీనర్ ఏశాల ఈశ్వర్,సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుండా మధు సూదన్,గుండేటి సదానందం తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులు.. ప్రతినిధులతో 'ఇఫి' అంతర్జాతీయ పోటీ న్యాయనిర్ణేతల సంఘం సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 28: చలనచిత్ర రంగంలో ఏదో ఒక పార్శ్వాన్ని ప్రదర్శించడం కాకుండా ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల ఎంపికకు అవకాశమివ్వడమే చలన చిత్రోత్సవ లక్ష్యమని ఇజ్రాయెల్ దర్శకుడు, రచయిత- ప్రస్తుత 53వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం (ఇఫి) అంతర్జాతీయ పోటీ న్యాయ నిర్ణేతల సంఘం చైర్‌పర్సన్ నాదవ్ లాపిడ్ అన్నారు. చిత్రోత్సవంలో భాగంగా 'ఇఫి టేబుల్ టాక్స్' పేరిట పత్రికా సమాచార సంస్థ (పీఐబీ) ఏర్పాటు చేసిన పాత్రికేయుల, ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

అనేక చలన చిత్రోత్సవాలను కలగలుపు విధానంలో నిర్వహిస్తున్నప్పటికీ భారీ తెరలపై సినిమాలు చూడటం మరింత అద్భుతమైన అనుభవమని నాదవ్ లాపిడ్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు "ఉత్తమ చిత్రాలను పెద్ద తెరమీద చూడగలగటం మానవాళి సాధించిన అత్యున్నత విజయాలలో ఒకటి" అని ఆయన పేర్కొన్నారు.

వివిధ చలన చిత్రోత్సవాలతో 'ఇఫి'కి సారూప్యంపై ప్రశ్నలకు బదులిస్తూ- ప్రతి చిత్రోత్సవం తనదైన రీతిలో ప్రత్యేకమైనదేనని, వాటిని సరిపోల్చడం సరికాదని నాదవ్ లాపిడ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'ఇఫి' అంతర్జాతీయ పోటీ విభాగంలో చిత్రాల నాణ్యతపై సంఘం సంతృప్తి వ్యక్తం చేసింది. అయినప్పటికీ ఎంపికలో మెరుగుదలకు సదా అవకాశం ఉంటుందని అంగీకరించింది. కాగా, 'ఇఫి'లో ప్రతి ప్రదర్శనశాల ప్రేక్షకులతో నిండిపోవడం, తాము చూసిన చిత్రాల గురించి చర్చించుకోవడంపై ఫ్రాన్స్‌కు చెందిన డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాత, సంఘం సభ్యుడు జేవియర్ అంగలో బార్బారెన్ హర్షం వెలిబుచ్చారు. ప్రజలు థియేటర్లలో పెద్ద తెరలపైన కూడా ఈ సినిమాలను చూడాలని ఆయన సూచించారు.

చలన చిత్రోత్సవాలకు ఉత్తమ చిత్రాలు వచ్చేవిధంగా చూసుకోవడం కోసం శాశ్వత నిర్వాహకత్వ పద్ధతిలో ఏడాది పొడవునా ఎంపిక ప్రక్రియ చేపట్టాల్సిన అవసరం ఉందని న్యాయనిర్ణేతల సంఘంలోభారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యుడు, రచయిత-దర్శకుడు సుదీప్తో సేన్ సూచించారు. ఈ ఏడాది సంపూర్ణ, సమగ్ర చిత్రోత్సవాలను నిర్వహించారంటూ 'ఇఫి' నిర్వాహకులను ఆయన అభినందించారు. "ఇది నేను చూసిన అత్యుత్తమ ఇఫి.. ఒక దేశంగా భారత్‌లోని సప్తవర్ణ సమ్మిళిత వైవిధ్యం, ప్రదర్శన పగ్గాలన్నీ చాలా బాగున్నాయి. ఈ వేడుకల వివిధ అంశాలను పరిశీలించినపుడు 'ఇఫి' అనేక అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు దీటుగా ఉన్నదని నేను కచ్చితంగా చెప్పగలను. ఇదొక పండుగలా పరిణతి సాధించింది" అని సుదీప్తో సేన్ వ్యాఖ్యానించారు. రాబోయే సంవత్సరాల్లో పర్యావరణం, వాతావరణ మార్పులపై ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆయన 'ఇఫి' నిర్వాహకులను కోరారు. సినిమాల్లో మహిళా ప్రాతినిధ్యంపై సంఘం సభ్యుడు, ఫ్రాన్స్‌కు చెందిన ఎడిటర్ పాన్కజ్ చావాన్స్ మాట్లాడుతూ- తాను చాలామంది మంచి నటీమణులను చూసినప్పటికీ, వారికిచ్చిన పాత్రలు అంత గౌరవప్రదంగా లేవన్నారు. ఈ న్యాయ నిర్ణేతల సంఘంలో అమెరికాకు చెందిన యానిమేషన్ చిత్ర నిర్మాత జింకో గోటో కూడా సభ్యులుగా ఉన్నారు. సమావేశంలో 'ఎన్ఎఫ్‌డీసీ' మేనేజింగ్ డైరెక్టర్ రవీందర్ భాకర్ మాట్లాడుతూ- 'ఇఫి'లో భాగంగా 2022 నవంబర్ 28న ఉదయం పణజీలోని మిరామార్ బీచ్‌లో బీచ్ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఈ ఏడాది 'ఇఫి' అంతర్జాతీయ పోటీల ప్రతిష్టాత్మక 'స్వర్ణ మయూరం' (గోల్డెన్ పీకాక్) పురస్కారానికి 15 చిత్రాలు పోటీపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్తమ చిత్రంతోపాటు ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ప్రత్యేక జ్యూరీ అవార్డులను న్యాయనిర్ణేతల సంఘం ప్రకటిస్తుంది. అలాగే 7 జాతీయ, అంతర్జాతీయ దర్శకుల తొలి చిత్రాల నుంచి 'ఉత్తమ తొలి చిత్రం' పురస్కారాన్ని కూడా ప్రకటిస్తుంది.

ఐ.ఎఫ్.ఎఫ్.ఐ-53 ప్రతినిధులకు కనువిందు చేసిన - మెక్సికో చలన చిత్రాలు

న్యూఢిల్లీ, నవంబర్ 28:53వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం (ఐ.ఎఫ్.ఎఫ్.ఐ), తన ప్రతినిధులందరికీ అతి మనోహరమైన మెక్సికన్ విందును సిద్ధం చేసింది. ఈ చలన చిత్రోత్సవంలో భాగంగా మెక్సికో దేశానికి చెందిన పలు చలన చిత్రాలను వివిధ విభాగాల్లో ప్రదర్శిస్తున్నారు. మెక్సికో ప్రభుత్వ పర్యాటక శాఖ మంత్రి మిగ్యుల్ టోరుకో మార్క్వెస్ ఒక వీడియో సందేశం ద్వారా తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "గోవాలో జరుగుతున్న 53వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఈ ముఖ్యమైన ఘట్టాన్ని మీతో పంచుకోవడం నాకు గర్వకారణం. మెక్సికో దాని ప్రత్యేక సంస్కృతి, వైవిధ్యాలకు ప్రసిద్ధి చెందింది.

ఈ వారసత్వంలో చాలా ముఖ్యమైన భాగం మా సినిమా. దిగ్గజాలు గా పరిగణించబడే గొప్ప సినీ దర్శకులు, నటులు మ దేశంలో ఉన్నారు. మా చలన చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవార్డులు వచ్చాయి." అని పేర్కొన్నారు. మెక్సికో సినిమా తమ దేశంలోని సామాజిక, సాంస్కృతిక వాతావరణానికి ప్రతీకగా ఆవిర్భవించిందని ఆయన అభివర్ణించారు. తన తల్లి మరియా ఎలెనా మార్క్వెస్, తండ్రి మిగ్యుల్ టొరుకో ఇద్దరూ, మెక్సికో సినిమా 'స్వర్ణయుగానికి' చెందిన మెక్సికో చలన చిత్ర నటులు అని కూడా, ఆయన గర్వంగా తెలియజేశారు.

మంత్రి ఇంకా మాట్లాడుతూ, ''ప్రజల మధ్య విభేదాలను తొలగించడానికి, దేశాల మధ్య సంబంధాలను పెంపొందించడానికి సినిమాలే ఉత్తమమైన మార్గమని నేను ఎప్పుడూ అనుకుంటున్నాను. మెక్సికో ప్రస్తుతం అంతర్జాతీయ చలనచిత్ర పరిశ్రమలో అద్భుతమైన సృజనాత్మకత, నిర్మాణ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది సినిమా రంగంలో కొత్త శకానికి దారి తీస్తుంది. ఇటువంటి అద్వితీయమైన ఉత్సవాల్లో మెక్సికో చలనచిత్రాలు పాల్గొనడం మాకు గర్వకారణం. ఈ అద్భుతమైన కార్యక్రమంలో భాగస్వాములైన వారందరికీ మా గొప్ప మద్దతు, ప్రశంసలను అందించాలనుకుంటున్నాను. మీ అందరికీ విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను." అని పేర్కొన్నారు.

'ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. 'టేబుల్ టాక్' విభాగంలో - 'రెడ్ షూస్' చిత్ర నిర్మాత అలెజాంద్రో డి ఇకాజా మాట్లాడుతూ, "మెక్సికో ప్రభుత్వం చలన చిత్రాల కోసం ఒక నిధిని ఏర్పాటు చేసి, దాని ద్వారా మా చలన చిత్రం లాంటి కళాత్మక చిత్రాలతో సహా ఇతర చలన చిత్రాలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు లేకుండా ఇలాంటి సినిమాలు నిర్మించడం కష్టం, ఎందుకంటే వాటిని వాణిజ్య పరంగా విజయవంతం చేయడం కష్టం." అని పేర్కొన్నారు. ఒక వివాహం అనే అంశంపై భారతదేశం తో కలిసి సంయుక్తంగా ఒక చిత్రాన్ని నిర్మించాలని చూస్తున్నట్లు కూడా ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. "వాస్తవానికి మేము వివాహానికి సంబంధించిన అంశం పై సంయుక్తంగా ఒక సినిమా నిర్మించాలని ప్రయత్నిస్తున్నాము. మన రెండు దేశాల్లో, వివాహాలు చాలా భారీగా, ఆకర్షణీయంగా, చాలా రోజులు గుర్తుండే విధంగా జరుగుతాయి. ఈ రకమైన సామాజిక, సాంస్కృతిక సారూప్యతలు భవిష్యత్తులో ఇతర ప్రాజెక్టులకు దారి తీసే అవకాశం కూడా ఉంది." అని ఆశాభావం వ్యక్తం చేశారు.

'రెడ్ షూస్' చలన చిత్రం లోని సన్నివేశం

2022 మెక్సికన్ చిత్రం రెడ్ షూస్ అంతర్జాతీయ పోటీ విభాగంలో 14 ఇతర చిత్రాలతో పోటీపడుతుంది, వీటిలో విజేతకు గౌరవనీయమైన గోల్డెన్ పీకాక్ ప్రదానం చేయబడుతుంది. 'రెడ్ షూస్', అనే చిత్రాన్ని కార్లోస్ ఐచెల్ మాన్ కైజర్ దర్శకత్వం వహించారు, ఏకాంత జీవితాన్ని గడుపుతున్న ఒక రైతు, తన కుమార్తె మరణ వార్తను అందుకున్న పరిస్థితుల గురించి ఈ చిత్రం ద్వారా ఆయన తెలియజేశారు. ఈ చిత్రం వెనిస్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో "ప్రేక్షకారదన చిత్రం" అవార్డు కోసం పోటీలో ఉంది. ఈ చిత్రం గతంలో అనేక చలన చిత్రోత్సవాల్లో, పలు అవార్డులు సాధించింది.

'ఐలాండ్ ఆఫ్ లాస్ట్ గర్ల్స్' చలన చిత్రం లోని సన్నివేశం

మెక్సికో, అమెరికా దేశాలు సంయుక్తంగా నిర్మించిన 'ఐలాండ్ ఆఫ్ లాస్ట్ గర్ల్స్' అనే చలన చిత్రం, 'ఉత్తమ తొలి చిత్ర దర్శకుడు" అవార్డు కోసం పోటీ పడుతోంది. ఆన్-మేరీ మ్మిత్, బ్రియాన్ మ్మిత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సముద్రపు గుహలో చిక్కుకుని, భారీ అలలు, అతీంద్రియ జీవులతో పోరాడుతున్న ముగ్గురు సోదరీమణుల వీరోచిత గాథ. గతంలో ఈ చలన చిత్రం మాస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం తో పాటు, ఫాంటాసియా చలన చిత్రోత్సవంలో కూడా ప్రదర్శించడం జరిగింది.

ఈ ఉత్సవాలలో భాగంగా, కలైడోస్కోప్ విభాగంలో మెక్సికో, అర్జెంటీనా సంయుక్తంగా నిర్మించిన "మాంటో డి గెమాస్" (రత్నాల వస్త్రం) అనే చలన చిత్రాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ చలన చిత్రాన్ని గ్రామీణ మెక్సికో నేపథ్యంలో నిర్మించారు. ఇక్కడ వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురు మహిళలు వ్యవస్థీకృత నేరం తో ముడిపడి ఉన్న ఒక వ్యక్తి తప్పిపోయిన కేసు విషయంలో విషాదకర పరిస్థితుల్లో కలుసుకుంటారు. ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. 53 లో తమ ఉనికిని గుర్తించే మెక్సికన్ మూలానికి చెందిన బ్లాంక్విటా, సోల్స్ జర్నీ, ఎమి, పినోచియో, హుసేరా వంటి చలన చిత్రాలను కూడా ప్రదర్శించడం జరిగింది.

యోగా గురువు రాందేవ్ బాబా మహిళలకు క్షమాపణలు

ముంబాయ్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా నిత్యం ఏదో ఒక వివాదంలో నానుతూనే ఉంటారు. పతంజలి వస్తువుల తయారీలో.. ఆ మధ్య కరోనాకు మందును కనిపెట్టామని ప్రకటించడం వంటి వాటితో పలుసార్లు విమర్శలకు గురయ్యారు. ఇక తాజాగా మహిళ వస్త్రధారణ విషయంలో నోటిదూలను ప్రదర్శించి మరోసారి వివాదానికి కేంద్ర బిందువుగా మారడంతో చివరికి క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది.

ఇటీవల ముంబై మహిళా పతంజలి యోగా సమితి థానేలో ఓ కార్యక్రమాన్ని నిర్వహించింది.

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృతా ఫడ్నవిస్.. రాన్దేవ్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాందేవ్ బాబు మహిళలపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి."మహిళలు తనలాగా దుస్తులు వేసుకోకున్నా అందంగా కనిపిస్తారు.." అంటూ రామ్దేవ్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా నిరసనలకు కారణమయ్యాయి. ఆయన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజాసంఘాలు.. మహిళా సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. మహిళలకు ఆయన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

రాందేవ్ బాబా వ్యాఖ్యలపై ఢిల్లీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ స్వాతి మలివాల్ స్పందించారు. దేశ మహిళలకు రాందేవ్ బాబా వెంటనే క్షమాపణలు చెప్పాలని ట్విట్టర్ మాధ్యమంగా ఆమె అడిగారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృతా ఫడ్నవిస్ ఎదుట రామ్దేవ్ మహిళలను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు ఖండించదగినవ్నారు. వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో రాందేవ్ బాబా క్షమాపణ లేఖను మహారాష్ట్ర మహిళా కమిషన్ ఛైరపర్సన్ రూపాలీ చకాంకర్ ట్విట్టర్లో పోస్టు చేశారు. "మహిళలు ఈ సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందాలనే ఉద్దేశంతో వారి సాధికారత కోసమే నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "బేటీ బచావో - బేటీ పడావో" వంటి కార్యక్రమాలు నేను ప్రోత్సహిస్తాను.. మహిళలను అగౌరవపర్చాలన్న ఉద్దేశం లేదని" లేఖలో పేర్కొన్నారు.ఇక సోషల్మీడియాలో వైరలవుతున్న వీడియో క్లిప్ పూర్తిగా వాస్తవం కాదన్నారు. అయినప్పటికీ తన వ్యాఖ్యలతో ఎవరైనా బాధపడితే.. వారికి బేషరతుగా క్షమాపణలు తెలియజేస్తున్నానని రాందేవ్ బాబా పేర్కొన్నారు. కాగా తెలంగాణలోనూ రాందేవ్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష పార్టీలు నిరసన తెలిపాయి.యోగా పేరుతో రాందేవ్ బాబా కార్పొరేట్ వ్యవస్థను నడిపిస్తున్నాయంటూ కాంగ్రెస్.. సీపీఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాందేవ్ క్షమాపణతోనైనా ఈ వివాదం సర్దుమణుగుతుందో లేదో వేచి చూడాల్సిందే..!

మృతుడి కుటుంబానికి ఆసరాగా పరికపల్లి

ఖమ్మం, నవంబర్ 28: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన కాశిమల్ల నగేష్ మృతి పట్ల పరికపల్లి శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు పెద్ద మునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ నగేష్ కుటుంబానికి 10 వేల రూపాయల నగదును అందజేశారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తక్షణం స్పందించి తక్షణ ఆర్థిక సహకారం అందించిన సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గ్రామశాఖ తెరాస పార్టీ అధ్యక్షుడు తలారి ప్రేమ్ చంద్, పిట్టల హుస్సేన్, కనగంటి వెంకన్న, తాళ్లూరి మస్తాన్, ములగిరి శ్రీను, లింగాల మధు, బైరం రాజేష్, బైరం జయరాజు, లింగాల బాలరాజు, తలారి గోపయ్య, తలారి చిన్న గురవయ్య, ములగిరి జయ రాజు, కాశిమల్ల కృష్ణ, మల్లెపల్లి సైదులు, తలారి అన్వేష్, తాళ్ల సురేష్, లింగాల మరియదాస్, ఎస్ఎంసి చైర్మన్ మీసాల నాగ సైదులు, తదితరులు ఉన్నారు.

ఒకే దేశం -ఒకే రిజర్వేషన్ విధానం అమలు చేయాలి

-భారత వంజరి వంజరా సేవా సంఘ్ డిమాండ్

నాసిక్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఒకే దేశం ఒకే ప్రజా ఒకే చట్టం విధానాన్ని ప్రతిపాదికనఒకే దేశం -ఒకే రిజర్వేషన్ విధానం ఉండాలని అఖిల భారత వంజరి వంజరా సేవా సంఘ్ డిమాండ్ చేసింది.నేడు నాసిక్ లో ముగిసిన జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఆ సంఘం జాతీయ కార్యవర్గం దేశవ్యాప్తంగా ఒకే చట్టం విధానాన్నిఅమలు చేయాలని సమావేశం తీర్మానించింది.దేశాన లో ఉన్న వంజరులందరికీ ఒకే రిజర్వేషన్ విధానం ఉండాలని మహారాష్ట్ర గుజరాత్ లలోనోమాడి ట్రైబ్స్ గా గుర్తించబడ్డ ఈ జాతిని దేశవ్యాప్తంగా అదేవిధంగా గుర్తిస్తూ ఎన్ .టి.హోదా కల్పించాలనివారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.వంజరులకు ఆరాధ్యుడైన లోకసంత్ భగవాన్ బాబా పుణ్యతిథిని అధికారికంగా నిర్వహించాలని,లోక ప్రియ నేత మాజీ కేంద్రమంత్రి దివంగత గోపీనాథ్ ముండే జయంతి వర్ధంతి కార్యక్రమాలనుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని సదస్సుడిమాండ్ చేసింది.బ్రిటిష్ కు పూర్వంఈ దేశంలో వ్యాపార వాణిజ్య వస్తు సేవల రంగాల్లో విశిష్ట సేవలు అందజేసిన వంజరి జాతి ఈరోజు ప్రభుత్వ ఆదరణ లేక బీద స్థితిలో జీవనం గడుపుతున్నారనిసంచార గిరిజన జాతి అయిన వంజరులను ప్రభుత్వాలు ఆదుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది,

బిఎస్పి ఆధ్వర్యంలో పూలేకు ఘన నివాళులు

ఖమ్మం, నవంబర్ 28: (నేటినిజం ప్రతినిధి): బహుజన్ సమాజ్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దమళ్ళ సత్యనారాయణ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి స్థానిక రేవతి సెంటర్ నుండి విద్యార్థులతో కలిసి జై భీమ్ జై పూలే నినాదాలతో ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ సెంటర్లో పూలే చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వరావు యాదవ్ పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఎన్నో సామాజిక కార్యక్రమాలు దళిత బహుజనుల కోసం అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి పీడిత ప్రజల కోసం తన ప్రాణాలను తృన్నప్యాయంగా పెట్టి పోరాడిన మహా యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలేఅని వారు కొనియాడారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పూలే అంబేడ్కర్ కాన్సిరామ్ ల ఆలోచన విధానంతో కార్యక్రమాలు రూపొందించి అధికారం వైపు వెళ్లాలని రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మహిళా నాయకురాలు మరియు జిల్లా నాయకులు అధ్యక్షులు అల్లిక వెనకటేశ్వర్రావు యాదవ్, లక్ష్యసాధన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గద్దల వెంకటేశ్వరరావు (శ్రీ కోవెల్), ఆర్గనైజయింగ్ సెక్రటరీ దమళ్ళ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వీరస్వామి, జిల్లా నాయుకులు ఒగ్గు బాబురావు, మహిళా నాయకురాలు కల్పన, ఝాన్సీ, విద్యార్థి నాయకులు యశ్వంత్, వర్ధన్, బాలాజీ, కృష్ణార్జున, శ్రీనివాస్, నాగేశ్వరావు, వీరబాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 29 నుంచి అమెజాన్ ఫుడ్ డెలివరీ సేవలు బంద్

న్యూఢిల్లీ, నవంబర్ 28: ఆన్‌లైన్ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఫుడ్ డెలివరీ సర్వీసులను నుంచి తప్పుకుంటున్నది. వచ్చే నెల 29 నుంచి సేవలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే భాగస్వామ్య రెస్టారెంట్లకు సమాచారం అందించింది. కరోనా పీక్ స్టేజ్‌లో ఉన్నసమయంలో 2020, మే నెలలో అమెజాన్ భారత్‌లో ఫుడ్ డెలివరీ సేవలను ప్రారంభించింది. మొదట బెంగళూరులో ఆరంభమైన ఈ సర్వీస్‌ను.. క్రమంగా మరికొన్ని ప్రాంతాలకు విస్తరించింది. అయితే విస్తృతంగా ప్రచారం చేయకపోవడం, ప్రత్యేకంగా ఒక యాప్ లేకపోవడంతో వినియోగదారులను అంతగా ఆకర్షించలేకపోయింది. దీనికితోడు అప్పటికే ఫుడ్ డెలివరీ విభాగంలో జొమాటో, స్విగ్గీలు దేశీయ మార్కెట్లో స్థిరపడిపోయాయి. దీంతో ఈ రంగంలో ఆశించినంతగా అమెజన్ రాణించలేకపోయింది. దీంతో ఈ సర్వీసులను పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించామని అమెజన్ వెల్లడించింది.

ఫుడ్‌డెలివరీతోపాటు నిత్యావసరాల హోమ్ డెలివరీ సర్వీసును కూడా అమెజాన్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఫుడ్ డెలివరీ సేవలను నిలిపివేస్తుండగా, నిత్యావసరాల సర్వీసును ఎన్నిరోజులు కొనసాగిస్తుందో చూడాల్సిందే. ఎందుకంటే బిగ్‌బాస్కెట్, డన్‌జో, స్విగ్గీ, జొమాటోలు ఈ రంగంలో పాతుకుపోయాయి. నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవడంలో భాగంగా ఎడ్-టెక్ బిజినెస్‌ను మూసివేస్తున్నట్లు గతంలోనే ప్రకటించింది. దీంతోపాటు మరో 10 వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు వెల్లడించిన విషయం తెలిసిందే.

బస చేసే బస్సుకు నిప్పు..వాహనాలు ధ్వంసం

- సీఎం కేసీఆర్ పై షర్మిల ఆగ్రహం

వరంగల్,నవంబర్ 28:వరంగల్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీఎం కేసీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ తన పాదయాత్రను అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి కుట్రచేస్తున్నారని ఆరోపించారు. లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించి, తనను అరెస్ట్ చేయాలని చూస్తున్నారన్నారు. తాను బసచేసే బస్సుకు నిప్పు పెట్టారని, వాహనాలు ధ్వంసం చేశారని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్ర ఆపబోమని షర్మిల స్పష్టం చేశారు.కాగా షర్మిల చేస్తున్న పాదయాత్రలో పోలీసులు భారీగా మోహరించారు. ఆమెను ఏక్షణమైనా అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. షర్మిల పాదయాత్రలో ముగ్గురు ఏసీపీలు, ఆరుగురు సీఐలు, పది మంది ఎస్ఐలు, 120 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. నిన్న (ఆదివారం) నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై షర్మిల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో నర్సంపేటలో ఉద్రిక్తత నెలకొంది.

నా ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు బీజేపీ భారీగా ఖర్చు చేస్తోంది: రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ, నవంబర్ 28: తన ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేందుకు బీజేపీ భారీగా ఖర్చు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఇవాళ మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మీడియాలో రైతుల కష్టాలు తెలియజేసే వార్తలు రావడం లేదని, కేవలం బీజేపీ నాయకులు మాత్రమే కనబడుతున్నారని రాహుల్‌గాంధీ విమర్శించారు. మీడియాను బీజేపీ నాయకులు నియంత్రిస్తున్నారని ఆరోపించారు. తాను సరైన దారిలో వెళ్తున్నందుకే తనపై వ్యక్తిగత దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.

పాదయాత్ర తనకు కొత్త అనుభవాన్ని ఇచ్చిందని, అయితే రాజకీయాల కోసం తాను భారత్ జోడో యాత్ర చేపట్టడం లేదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. అమేథీలో పోటీచేసే విషయంపై ఇప్పుడే ఏమీ చెప్పలేనన్నారు. సచిన్ పైలట్‌ను రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోట్ ద్రోహి అనడంపై స్పందించిన రాహుల్.. ఎవరు ఏమన్నారనే విషయంలోకి తాను వెళ్లాలనుకోవడం లేదని, ఇద్దరు నేతలూ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమని చెప్పారు.

ఐఎఫ్ఎఫ్ఐ53లో ఎవర్‌గ్రీన్ క్లాసిక్ కటి పతంగ్ ప్రదర్శన.. ఈ సందర్భంగా తన జ్ఞాపకాలు పంచుకున్న ఆశా పరేఖ్

న్యూఢిల్లీ, నవంబర్ 28:కిషోర్ కుమార్ దివ్య గాత్రం మరియు రాజేష్ ఖన్నా కల్ట్ ఫిగర్ ఈ ఎవర్‌గ్రీన్ పాటతో పాటు పనాజీలోని మాక్వినెజ్ ప్యాలెస్ ఆడిటోరియం తెరపై మరోసారి కనిపించింది. ఇది ప్రేక్షకులను అలరించింది. ఒకప్పటి నటి మరియు హార్ట్ థ్రోబ్ ఆశా పరేఖ్‌కి ప్రధాన నటిగా అలాగే పాటలో నటించారు. కటి పతంగ్ చిత్రం ప్రదర్శనకు హాజరు కావడం హృదయాన్ని కదిలించే క్షణాలతో నిండిన మెమరీ లేన్‌లో ఒక సమ్మోహన యాత్ర. దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు రెట్రో విభాగంలో 53వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ఆఫ్ ఇండియాలో కటి పతంగ్ ప్రదర్శించబడింది. ఐఎఫ్ఎఫ్ఐలో ఈ విభాగం ఈ 2020 సంవత్సరంలో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు విజేత ఆశా పరేఖ్‌కు అంకితం చేయబడింది.

స్క్రీనింగ్‌లో పాల్గొన్న ఆశా పరేఖ్ ఈ సందర్భంగా ప్రతినిధులతో మాట్లాడుతూ "ఐఎఫ్ఎఫ్ఐ చాలా అభివృద్ధి చెందింది. అలాగే నిర్మాతలు తమ చిత్రాలను ప్రదర్శించడానికి మరియు విక్రయించడానికి ఇది అవకాశం కల్పిస్తుంది" అని చెప్పారు. "నాకు నా సినిమా పరిశ్రమ అంటే చాలా ఇష్టం. సినిమా ప్రేమికులకు, ఐఎఫ్ ఎఫ్ ఐ అనేది దేశంలోని నలుమూలల నుండి ప్రజలు ఏకతాటిపైకి రావడానికి ఉత్తమమైన ప్రదేశం" అని ఆమె అన్నారు. తనను గౌరవించినందుకు ఐఎఫ్ఎఫ్ఐ,ఎన్ఎఫ్‌డిసి మరియు సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు కూడా ఆశా పరేఖ్ కృతజ్ఞతలు తెలిపారు.

అనేక సూపర్ హిట్ చిత్రాలలో నటించిన ఆశా పరేఖ్‌ను 1960 మరియు 70లలో హిందీ చిత్రసీమలో 'హిట్ గర్ల్' అని పిలుచుకున్నారు. బాలనటిగా తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆశా పరేఖ్ తన తొలి చిత్రం దిల్ దేకే దేఖో (1959)తో ప్రధాన పాత్ర పోషించారు. అది పెద్ద విజయాన్ని సాధించింది. ఆమెకు స్టార్‌డమ్ తెచ్చిపెట్టింది. ఆమె శక్తి సమంతా, రాజ్ ఖోస్లా, నాసిర్ హుస్సేన్, రాజేష్ ఖన్నా, ధర్మేంద్ర, షమ్మీ కపూర్, మనోజ్ కుమార్, దేవ్ ఆనంద్‌తో పాటు అనేక మంది ప్రముఖ చిత్రనిర్మాతలు మరియు ప్రముఖ నటులతో 95 చిత్రాలలో నటించారు. ఆమె కటి పతంగ్ (1971) సినిమాకు ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును గెలుచుకున్నారు. అనేక ఇతర ప్రతిష్టాత్మక గుర్తింపులతో పాటు ఫిల్మ్‌ఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు (2002) గ్రహీత ఆశా దర్శకురాలు, నిర్మాత మరియు నిష్ణాతులైన భారతీయ శాస్త్రీయ నృత్యకారిణి.

1992లో పద్మశ్రీ పురస్కారం పొందిన ఆమె 1998-2001 సమయంలో సెన్సార్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సి) హెడ్‌గా కూడా పనిచేశారు.

శక్తి సమంత దర్శకత్వం వహించిన కటి పతంగ్ అదే పేరుతో గుల్షన్ నందా రచించిన బెస్ట్ సెల్లింగ్ నవల ఆధారంగా రూపొందించబడింది. ఈ చిత్రంలో కథానాయిక అయిన మాధవి (ఆశా పరేఖ్) తన 'ప్రియమైన' కైలాష్ (ప్రేమ్ చోప్రా) దుష్ట డిజైన్లను కనిపెట్టడానికి కమల్ (రాజేష్ ఖన్నా)తో తన పెళ్లి రోజున ఇంటి నుండి పారిపోయి గాలివటంలా తిరుగుతుంది. పరిస్థితులు మాధవి వితంతువుగా మారిన కోడలుగా నటిస్తూ ఇంట్లో ఆశ్రయం పొందేలా చేస్తాయి. అసలు కోడలు పూనమ్ (నాజ్) రైలు ప్రమాదంలో మరణిస్తుంది. ఈ కథ మాధవి తప్పుడు గుర్తింపుతో ఆమె జీవితాన్ని అనుసరిస్తుంది. సంగీత స్వరకర్త ఆర్.డి. బర్మన్ మరియు సూపర్‌స్టార్ రాజేష్ ఖన్నా కలయికలో కూడా ఈ చిత్రం బాగా గుర్తుండిపోం యింది. ఇది యే షామ్ మస్తానీ, ప్యార్ దివానా హోతా హై మరియు యే జో మొహబ్బత్ హై వంటి ఎవర్‌గ్రీన్ మెలోడియన్ హిట్ పాటలతో గుర్తుండిపోయే విధంగా ఉంది.

వేతన పెంపు స్వల్పమే, టెక్ ఉద్యోగులకు ప్రతికూలం.. ఇంధన, విద్యుత్ రంగాలకు జోష్

న్యూఢిల్లీ, నవంబర్ 28:జాతీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు నిర్వహణ వ్యయ భారాన్ని తగ్గించుకునే పనిలో పడ్డాయి. ద్రవ్యోల్బణ బూచితో కంపెనీలు ఉద్యోగాల కోతకు మొగ్గు చూపుతున్నాయి. అదే సమయంలో ఇంక్రిమెంట్ల ఆశలపైనా నీళ్లు చల్లుతున్నాయి. ఆకర్షణీయమైన ఇంక్రిమెంట్లపై ఉద్యోగుల్లోనూ ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ ఏడాది ఇంక్రిమెంట్లు తక్కువగా ఉంటాయని అంచనాలు వెల్లడవుతున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో వేతనాల పెంపు అంచనాలు 2022 కంటే తక్కువగా ఉన్నాయి. డెలాయిట్ ఇండియా డేటా ప్రకారం, హాస్పిటాలిటీ, ట్రావెల్, టూరిజం, కన్స్యూమర్, ఎఫ్ఎంసిజి, పవర్ సెక్టార్‌లు తమ ఉద్యోగులకు మెరుగైన వేతన పెంపును అందించే అవకాశం ఉంది.

సేవా రంగాలలో కొన్ని పెద్ద జీతాల పెంపుదల కనిపిస్తుంది, ఎందుకంటే వారు ఆర్థిక వ్యవస్థను ప్రారంభించడం ద్వారా ప్రయోజనం పొందుతారు. దాదాపు 300 కంపెనీలు, ఎక్కువగా బహుళజాతి సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. ఆలస్యంగా వేలాది మంది ఉద్యోగులను తొలగించడం ద్వారా ఖర్చులను తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్న సాంకేతిక సంస్థలలో మందింపులలో తిరోగమనం కనిపిస్తుంది. మెటా, అమెజాన్, ట్విట్టర్, మైక్రోసాఫ్ట్ కంపెనీలు ప్రపంచ సాంకేతిక మందగమనానికి తాజా ఉదాహరణలు. నిర్దిష్ట రంగాలలో టాలెంట్ డిమాండ్‌ను తగ్గించడం, ముఖ్యంగా కొన్ని నైపుణ్యాల సెట్ కోసం 2022తో పోలిస్తే వేతన పెంపు అంచనాలు తక్కువగా ఉన్నాయి.

అయితే, ప్రతి రంగం వేతన పెరుగుదలలో తగ్గుదలని చూడదు అని డెలాయిట్ ఇండియా భాగస్వామి ఆనందోరూప్ ఘోస్ చెప్పారు. 2022 ఆర్థిక సంవత్సరం వాస్తవాలతో పోల్చితే సగటున 50-75 బేసిస్ పాయింట్ల మేరకు వేతన పెంపులో తగ్గుదల ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. సాంకేతికతలోని వివిధ సబ్‌సెక్టార్‌లలో, ఇది 40-80 బేసిస్ పాయింట్లుగా ఉంటుందని అంచనా వేశారు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రొడక్ట్ కంపెనీలలో వేతన పెంపు ఆర్థిక సంవత్సరం 2022లో 12 శాతం నుండి 2023లో 11.3 శాతం పెంపుదల ఉంటుందని అంచనా వేస్తున్నారు. 2022 ఆర్థిక సంవత్సరంలో 9.4 శాతంతో పోలిస్తే ఐటీ సేవల్లో జీతాల పెంపు 8.8 శాతంగా ఉంటుందని అంచనా. థర్డ్‌పార్టీ ఐటి సేవలు 8.7 శాతం నుంచి 7.8 శాతంగా ఉండవచ్చని, క్యాప్టివ్ సేవలు 10.5 శాతం నుండి 10.4 శాతానికి తగ్గుతాయని అంచనా. సేవల రంగాలలో అంచనాలు 8.9 శాతం నుండి 9.4 శాతంగా ఉన్నాయి. అదేవిధంగా, హాస్పిటాలిటీ, ట్రావెల్, టూరిజం రంగంలోని ఉద్యోగులు ఈ ఆర్థిక సంవత్సరంలో 9.6 శాతం జీతాల పెంపును పొందవచ్చు.

ఇది 2022లో 8.5 శాతంగా ఉంది. రిటైల్‌లో పెరుగుదల స్థూలంగా 8.0 శాతం వద్ద స్థిరంగా ఉంటుందని అంచనా. కన్స్యూమర్/ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్ఎంసీజీ) విభాగంలో, ఇంక్రిమెంట్లు 9.8 శాతంగా ఉండవచ్చు. ఇది గత ఆర్థిక సంవత్సరంలో అందించిన 9 శాతం కంటే ఎక్కువ. తయారీ రంగంలో 10.2 శాతం నుంచి ఈ ఏడాది 9.8 శాతానికి తగ్గవచ్చు. ఏది ఏమైనప్పటికీ, సంప్రదాయ విద్యుత్, పునరుత్పాదక విభాగాలు 9.6 శాతం నుండి 11 శాతం పెంపుపై దృష్టి సారించిన పునరుత్పాదక ఉద్యోగులతో పరిహార బడ్జెట్‌లలో పెరుగుదల ఉంటుందని భావిస్తున్నారు. ఫార్మాలో, పెంపుదలలు 9.1 శాతం నుండి కొద్దిగా మారుతూ 8.9 శాతం వద్ద ఉంటాయని అంచనా.

చిరస్మరణీయుడు జ్యోతిబాపూలే : మంత్రి గంగుల

హైదరాబాద్, నవంబర్ 28: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిబాపూలే చిరస్మరణీయుడని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మహాత్మా పూలే ఆశయాలతో పరిపాలన సాగిస్తున్నారన్నారు.

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో కేవలం 19 నుంచి 310కు బీసీ గురుకులాలను పెంచి, మహాత్మా జ్యోతిబాపూలే పేరిట ఏర్పాటు చేశారన్నారు. ఉన్నతమైన విదేశీ విద్యను సైతం బీసీలకు అందించడమే కాకుండా ఆత్మగౌరవం నిలిచేలా హైదరాబాద్ నడిబొడ్డున వేల కోట్ల విలువ చేసే 87 ఎకరాలను 41 బీసీ కులాలకు కేటాయించి ఆత్మగౌరవ భవనాల్ని నిర్మిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పనిలో బీసీల వాటాను సగర్వంగా అందిస్తున్నారని కొనియాడారు.

మలేషియా, క్లువాంగ్‌లోని పులాయ్‌లో ప్రారంభమైన భారత్ - మలేషియా సంయుక్త సైనిక విన్యాసాలు హరిమావ్ శక్తి -2022

న్యూఢిల్లీ, నవంబర్ 28:భారత్- మలేషియా సంయుక్త సైనిక విన్యాసాలు హరిమావ్ శక్తి -2022 నవంబర్ 28న మలేషియాలో క్లువాంగ్‌లోని పులాయ్‌లో ప్రారంభమయ్యాయి. ఈ విన్యాసాలు 12 డిసెంబర్ 22న ముగియనున్నాయి. భారత్- మలేసియాల వార్షిక శిక్షణా కార్యక్రమం హరిమావ్ శక్తి విన్యాసాలు. వీటిని 2012 నుంచి నిర్వహిస్తున్నారు.

భారత సైన్యంలో పోరాట అనుభవం కలిగిన గఢ్వాల్ రైఫిల్స్ రెజిమెంట్ దళాలు, మలేషియా సైన్యానికి చెందిన రాయల్ మలయ్ రెజిమెంట్‌కు చెందిన దళాలు ఈ ఏడాది ఈ విన్యాసాలలో పాల్గొంటున్నాయి. అటవీ భూభాగంలో వివిధ ఆపరేషన్లకు ప్రణాళికలు రూపొందించుకునేందుకు ఉమలు చేయడంలో అంతర్ కార్యాచరణను పెంచేందుకు ఆపరేషన్ల సందర్భంగా తాము పొందిన అనుభవాలను వీరు పంచుకోనున్నారు. అటవీ భూభాగంలో నిర్వహించే సబ్ కన్వెన్షనల్ ఆపరేషన్లలో ఈ విన్యాసాల పరిధిలో బెటాలియన్ స్థాయిలో కమాండ్ ప్లానింగ్ ఎక్సర్‌సైజ్ (సిపిఎక్స్), కంపెనీ స్థాయిలో ఫీల్డ్ ట్రైనింగ్ ఎక్సర్‌సైజ్ (ఎఫ్‌టిఎక్స్) ఉంటాయి.

ఈ సంయుక్త విన్యాసాల షెడ్యూలులో ఒక జాయింట్ కమాండ్ పోస్ట్ ఏర్పాటు, సంయుక్త నిఘా కేంద్రం, వైమానిక దళాలను ఉపయోగించడంలో నైపుణ్యాలను పంచుకోవడం, సాంకేతిక ప్రదర్శనలు, ఆపదచికిత్సా విభాగ నిర్వహణ ఉ ఆపదలో చిక్కుకున్నవారి తరలింపు మాత్రమే కాకుండా బెటాలియన్ స్థాయిలో లాజిస్టిక్స్‌పై ప్రణాళికలు రూపొందించడం ఉంటాయి. సంయుక్త క్షేత్ర స్థాయి శిక్షణా విన్యాసాలు, సంయుక్త పోరాట చర్చలు, సంయుక్త ప్రదర్శనలతో రెండురోజుల ధ్రువీకరణ ప్రక్రియ ముగుస్తుంది. ఇందులో ఇరు దళాల మధ్య వ్యూహాత్మక నైపుణ్యాలను పెంచుకోవడం, అంతర్ కార్యాచరణను పెంచుకోవడంపై ప్రత్యేక దృష్టి మాత్రమే కాక ఇరు సైన్యాల మధ్య సంబంధాలను ప్రోత్సహించడం ఉంటాయి.

హరిమావ్ శక్తి విన్యాసాలు భారతీయ సైన్యం, మలేషియా సైన్యాల మధ్య రక్షణ సహకార స్థాయిని పెంచుతూ, ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందిస్తాయి.

మొబైల్ కంపెనీ అధికారులుగా నమ్మించి.. సెల్ టవర్ ఎత్తుకెళ్లిన దొంగల ముఠా

పాట్నా, నవంబర్ 28: మొబైల్ కంపెనీ అధికారులుగా నమ్మించిన దొంగల ముఠా, ఏకంగా సెల్ టవర్ ఎత్తుకెళ్లారు. ఈ విషయం తెలిసిన ఆ మొబైల్ కంపెనీ అధికారులు షాకయ్యారు. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. గార్దినీబాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యార్పూర్ రాజ్‌పుతానా ప్రాంతంలోని ఒక స్థలంలో 15 ఏళ్లుగా ఒక పెద్ద సెల్ టవర్ ఉంది. ఇటీవల ఆ స్థలం యజమాని వద్దకు కొందరు వచ్చారు. మొబైల్ కంపెనీ అధికారుల పేరుతో పరిచయం చేసుకున్నారు. అగ్రిమెంట్ ముగియడంతో సెల్ టవర్‌ను తొలగిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సుమారు 25 మంది వ్యక్తులు గ్యాస్ కట్టర్లు, పరికరాలతో అక్కడకు చేరుకున్నారు. రెండు రోజుల పాటు శ్రమించి రూ.19 లక్షల విలువైన ఆ పెద్ద సెల్ టవర్‌ను ముక్కలుగా విడగొట్టారు. సెల్ టవర్ భాగాలను లారీలోకి లోడ్ చేసి తీసుకుపోయారు.

కాగా, మొబైల్ సిగ్నల్స్ సమస్య రావడంతో ఆ సంస్థకు చెందిన అధికారులు శనివారం ఆ ప్రాంతానికి వెళ్లారు. అక్కడ ఉండాల్సిన సెల్ టవర్ మాయం కావడం చూసి షాకయ్యారు. స్థలం యజమాని నుంచి వివరాలు తెలుసుకున్నారు. సెల్ టవర్ చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరోవైపు బెగుసరాయ్ జిల్లాలోని రైల్వే యార్డ్‌లో రిపేర్ కోసం వచ్చిన డీజిల్ ఇంజిన్‌ను పలు దఫాలుగా దొంగలు చోరీ చేశారు. దీంతో రైలు ఇంజిన్ పూర్తిగా మాయం కావడం చూసి రైల్వే అధికారులు షాకయ్యారు. ఈ చోరీకి సంబంధించి ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. 95 శాతం రైలింజన్ భాగాలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి ముందు కాలువపై ఉన్న ఒక ఇనుప వంతెనను దొంగలు ఎత్తుకెళ్లారు. ఇరిగేషన్ శాఖ అధికారులుగా నమ్మించి ఆ శాఖ సిబ్బంది, స్థానికుల సహాయంతో ఆ వంతెనను పలు భాగాలుగా విడగొట్టి లారీల్లో తీసుకెళ్లారు.

సానుభూతి కోసం మోదీ అసత్యాలు : మల్లికార్జున్ ఖర్గే

అహ్మదాబాద్, నవంబర్ 28: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం క్లైమాక్స్‌కు చేరింది. నేతల మధ్య మాటల తూటాలు పేలుతుండగా డైలాగ్ వార్ ముదురుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ సానుభూతి పొందేందుకు పేదవాడినని చెబుతారని, అయితే తాను అంటరానివారిలో ఒకడినని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అన్నారు.

ప్రధాని మోదీ అసత్యాలు ప్రచారం చేసే నేతని ఆయన మండిపడ్డారు. నర్మదా జిల్లాలోని దెదిపదలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ఖర్గే ప్రసంగించారు. తాను అంటరాని కులానికి చెందిన వాడినని ఖర్గే చెప్పుకొచ్చారు. మోదీ మాత్రం ప్రజల్లో సానుభూతి కోసం పేదవాడనని ప్రచారం చేసుకుంటారని కానీ ప్రజలు తెలివైనవారని..ఎన్నిసార్లు మీరు అబద్దాలు చెబుతారని మోదీని ఖర్గే నిలదీశారు.

ఇక 182 మంది సభ్యులు కలిగిన గుజరాత్ అసెంబ్లీకి డిసెంబర్ 1, డిసెంబర్ 5 తేదీల్లో పోలింగ్ జరగనుండగా డిసెంబర్ 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. ఈ ఎన్నికల్లో పాలక బీజేపీ మరోసారి అధికారం నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తుండగా ఎలాగైనా బీజేపీని మట్టికరిపించాలని కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. ఇక పంజాబ్‌లో విజయంతో ఊపుమీదున్న ఆప్ గుజరాత్‌లోనూ సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది.

మాజీ సైనికోద్యోగుల విభాగం రేపు న్యూఢిల్లీలో నిర్వహించనున్న ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే సిఎస్ఆర్

న్యూఢిల్లీ, నవంబర్ 28:రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంఒడి) పరిధిలోని మాజీ సైనికుల విభాగం ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ -సిఎస్ఆర్ (సాయుధ దళాల పతాక దినోత్సవ కార్పొరేట్ సామాజిక బాధ్యత) నాలుగవ ఎడిషన్‌ను న్యూఢిల్లీలో మంగళవారం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. వృద్ధులు, వితంతువులు, వారిపై ఆధారపడిన వారి పునరావాసం, తిరిగి బందోబస్తు, సంక్షేమం కోసం ఈ కృషి దిశగా సిఎస్ఆర్ మద్దతును కూడగట్టడం వంటి మాజీ సైనికోద్యోగుల విభాగం చేపట్టే చర్యలను పట్టి చూపడం ఈ కార్యక్రమ లక్ష్యం.

ఈ సందర్భంగా ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్ (ఎఎఫ్ఎఫ్‌డిఎఫ్-సాయుధదళాల ఫ్లాగ్ డే నిధి) కోసం ఉద్దేశించిన ఒక నూతన వెబ్‌సైట్‌ను రక్షణ మంత్రి ప్రారంభిస్తారు. ఈ నూతన వెబ్‌సైట్‌ను ఎఎఫ్ఎఫ్‌డిఎఫ్‌కి ఆన్‌లైన్ ద్వారా విరాళం ఇవ్వడాన్ని ప్రోత్సహించేందుకు పరస్పర చర్య కలిగిన, ఉపయోగ సౌలభ్యం కలిగిన పోర్టల్‌గా అభివృద్ధి చేశారు. ఈ ఏడాది సాయుధదళాల పతాక దినోత్సవానికి ప్రచారం కోసం రూపొందించిన గీతాన్ని విడుదల చేయడమే కాక నిధికి ప్రముఖ సిఎస్ఆర్ చందాదారులను సన్మానిస్తారు. సాయుధదళాల పతాక దినోత్సవ నిధికి విరాళాలు ఇచ్చే కార్పొరేట్ సంస్థలు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 135 కింద సిఎస్ఆర్ బాధ్యతను నెరవేరుస్తారు.

ఈ కార్యక్రమంలో రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరామనే, రక్షణ మంత్రిత్వ శాఖ ఇతర సీనియర్ అధికారులు పాల్గొంటారు. సిఎస్ఆర్ సంస్థల సభ్యులు, మాజీ సీనియర్ సైనికులు, రక్షణ సేవల ప్రతినిధులు కూడా ఈ సదస్సుకు హాజరుకానున్నారు.

అల్ప సంఖ్యాక వర్గాలకు న్యాయం జరిగేలా కమిషన్ అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది- అరుణ్ హల్దార్

న్యూఢిల్లీ, నవంబర్ 28:అల్ప సంఖ్యాక వర్గాలకు న్యాయం జరిగేలా జాతీయ

పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 28: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ జర్నలిస్టులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జర్నలిస్టులు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రమేష్ చెన్నమనేని కోరారు. సోమవారం సంగీత నిలయంలో సుమారు 35 మంది జర్నలిస్టులు ఎమ్మెల్యేను కలిసి జర్నలిస్టుల సమస్యలపై, సంక్షేమ పథకాలపై చర్చించారు. పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల నివేషణ స్థలాలు, జర్నలిస్టు కాలనీ రహదారి అంశం, దళిత జర్నలిస్టులకు దళిత బంధు మంజూరి లతోపాటు పత్రికల ప్రకటనలు లాంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎమ్మెల్యే రమేష్ బాబు జర్నలిస్టుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతారని భరోసా కల్పించారు. కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, సీనియర్ పాత్రికేయులు తాహేర్ పాషా, రేగుల దేవేందర్, రాపల్లి శ్రీనివాస్, రేగుల రాంప్రసాద్, కొలిపాక నరసయ్య, నక్క బాబు యాదవ్, కొక్కుల శ్రీనివాస్, టీ జనార్ధన్,శ్రీధర్, ఎండి అజీమ్ నరేష్, సంపత్, రాజేందర్, రజనీకాంత్, శ్రీకాంత్ ల తో పాటు వివిధ పత్రికల, చానల్లో జర్నలిస్టులు పాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా ఫ్లవర్ డే

అలరించిన విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 28: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సోమవారం ఫ్లవర్స్ డే వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. లవర్స్ డే సందర్భంగా విద్యార్థులు ఫ్లవర్స్ దుస్తులు ధరించి భిన్నంగా పాఠశాలకు వచ్చారు. విద్యార్థులతో మన సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. మాట్లాడుతూ పలు మనకు ప్రకృతి ప్రసాధించిన వరం అని చెబుతూ పూలను మేము ప్రేమిస్తామని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ఫ్లవర్స్ అందంగా అలంకరించినందుకు విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకటకృష్ణ, ప్రధానోపాధ్యాయులు కళ్యాణ్ కుమార్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై కల్కి అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు



అమరావతి: నవంబర్ 28:। తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన ఆదివారం రాత్రి అమ్మవారు కల్కి అలంకారంలో అశ్వవాహనంపై దర్శనమిచ్చారు. అమ్మవారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో అమ్మవారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.

అశ్వం వేగంగా పరిగెత్తే అందమైన జంతువు. అందుకే ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా అభివర్ణిస్తున్నాయి. పరమాత్ముడైన హరి పట్టపురాణి అలమేలుమంగ అశ్వవాహన సేవను దర్శించిన భక్తులకు కలిదోషాలను తొలగిపోతాయని విశ్వాసం. వాహనసేవల్లో పెద్ద జీయ్యంగార్, చిన్న జీయ్యంగార్, ఎమ్మెల్యే , టీటీడీ బోర్డు సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మారుతి ప్రసాద్, రామేశ్వరరావు, సంపత్ నారాయణ, జేఈఓ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు

భారతదేశంలో ప్రీమియం టైర్ బ్రాండ్ రీస్ (Reise) ఆవిష్కరణ

న్యూఢిల్లీ, నవంబర్ 28: ఆటోమోటివ్ రంగంలో సుప్రసిద్ధమైన మహన్సారి గ్రూప్ విభాగం రీస్ మోటో తమ ప్రీమియం ద్వి చక్రవాహన టైర్ బ్రాండ్ రీస్ (ఖీవతిబవ)ను భారతదేశంలో విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. అంతర్జాతీయ నాణ్యత కలిగిన టైర్లను భారతీయ రోడ్లకు అనుగుణంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేయనున్నారు.

రీస్ మోటో ఫౌండర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ మహన్సారియా మాట్లాడుతూ "అత్యంత శక్తివంతమైన భారతీయ ద్విచక్రవాహన విభాగంలో మారుతున్న అవసరాలు, ఔత్సాహికుల కోరికలను తీర్చడం అత్యంత కీలకం. భారతీయ రోడ్ల కోసం అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో కూడిన టైర్లను అందించాలనే ప్రయత్నాల ఫలితం రీస్ మోటో టైర్లు" అని అన్నారు.

రీస్ బ్రాండ్ కింద రీస్ మోటో మొదటి దశలో 26 ఎస్‌కెయులను ఆరు ఉప బ్రాండ్లు?ట్రైల్ ఆర్, టూర్ ఆర్,ట్రేస్ ఆర్, ట్రూప్ ఆర్ కింద మోటర్‌సైకిల్స్ విభాగంలో మరియు ట్రిప్ ఆర్ మరియు ట్విస్ట్ ఆర్ అంటూ స్కూటర్ల విభాగంలో అందిస్తుంది.

ప్రపంచంలో అత్యధికంగా ద్విచక్ర వాహనాలను ఇండియా తయారుచేస్తుంది. రీస్ మోటో తమ విస్తృత శ్రేణితో ద్విచక్రవాహన టైర్ మార్కెట్‌లో అత్యుత్తమ ప్లేయర్‌గా నిలువనుందని మహన్సారియా అన్నారు.

రీస్ మోటో కోసం మహన్సారియా గ్రూప్, యూరోప్‌కు చెందిన మిటాస్‌తో 76 ః 24 రేషియో భాగస్వామ్యం చేసుకుంది. ట్రెల్లెబోర్గ్ వీల్స్ సిస్టమ్స్ అధ్యక్షులు పాప్లో పోంపెల్ మాట్లాడుతూ ఈ రెండు కంపెనీల భాగస్వామ్యం పట్ల సంతోషం వ్యక్తం చేశారు

శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

ఖమ్మం, నవంబర్ 28: (నేటినిజం ప్రతినిధి): మంత్రి పువ్వాడ ఆదేశాల మేరకు ఎఫ్ ఆర్వో శ్రీనివాసరావు కుటుంబానికి రూ. 50 లక్షల చెక్కు అందజేసిన మేయర్, సుడా, డీసీసీబీ చైర్మన్లు, అటవీశాఖ సీసీఎఫ్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల డిఎఫ్వో లు, శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అధికారులు, నాయకులు. ఇటీవలే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రబొడు ఘటనలో మృతి చెందిన ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం ఈర్లపుడి గ్రామంకు చెందిన ఎఫ్ ఆర్వో శ్రీనివాసరావు కుటుంబానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ. 50 లక్షల పరిహారాన్ని వారి కుటుంబానికి అందజేసిన మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, అటవీశాఖ చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సీసీఎఫ్) భీమా నాయక్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం డిఎఫ్వో సిద్దార్థ విక్రమ్ సింగ్, రంజిత్ నాయక్ లు అందజేశారు.

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో మంత్రి పువ్వాడ ఆదేశాల మేరకు మేయర్ సుడా చైర్మన్, డీసీసీబీ చైర్మన్ లు, అటవీ శాఖ సీసీఎఫ్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల డిఎఫ్వో లు ఆయా చెక్కును శ్రీనివాసరావు కుటుంబానికి అందజేశారు. శ్రీనివాసరావు భార్య పిల్లలను కలిసి ఓదార్చారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఏం భయపడాల్సిన అవసరం లేదని, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో ప్రభుత్వం నుండి రావాల్సినవన్ని వస్తాయని హామి ఇచ్చారు.

శ్రీనివాస రావు మృతి బాధాకరమని, ఇలాంటి ఘటనలు మళ్ళీ జరుగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ హామి మేరకు స్థానిక మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆదేశాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా నేడు రూ.50లక్షలు ఇవ్వడం జరిగిందని, త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, ఇతర అన్ని హామీలను సకాలంలో అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీనివాస రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ శ్రీనివాస్ రావు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మలోత్ గౌరి, తహసీల్దార్ నర్సింహారావు, ఎఫ్ఆర్వో రాధిక, మంత్రి పిఏ సిహెచ్ రవికిరణ్, నాయకులు మందడపు నర్సింహారావు, కుర్రా భాస్కర్ రావు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, మందడపు సుధాకరర్ తదితరులు ఉన్నారు.

మెరుగైన వైద్య సదుపాయాలు అందించినప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించిన వారమవుతాం

మెదక్, నవంబర్ 28: నేటినిజం ప్రతినిధి):మెరుగైన వైద్య సదుపాయాలు అందించినప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించిన వారమవుతామని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత నిచ్చి కోట్లాది రూపాయలతో ఆధునాతన వైద్య పరికరాలు, మౌలిక వసతులు కల్పించడంతో పాటు వైద్య సిబ్బంది నియమాకాలు చేపడుతున్నారని మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన టిఫా స్కానింగ్ (టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫీటల్ అనోమలీస్) యంత్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భంతో ఉన్న 18 నుండి 21 వారాల మధ్య పిండం ఎదుగుదల, లోపాలను పరీక్షించుటకు ఈ స్కానింగ్ యంత్రం ఏంటో దోహద పడుతుందని అన్నారు. గర్భంలో ఉన్న శిశువు అవయవాలు ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకొని అవయవ లోపాలుంటే తల్లిదండ్రుల అనుమతితో గర్భస్రావం చేయడానికి అవకాశముంటుందని అన్నారు. ప్రైవేటు ఆస్పత్రిలో రూ.3వేలు వ్యయం అయ్యే టిఫా స్కానింగ్ ను మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఉచితంగా చేస్తారని, కావున గర్భిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ఆసుపత్రి ప్రారంభించిన అతి కొద్దీ కాలంలోనే 374 సాధారణ ప్రసవాలు నిర్వహించడం పట్ల వైద్యులను, సిబ్బందిని ఆమె అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వాసుపత్రులను తీర్చిదిద్ది అత్యున్నత స్థాయిలో అన్ని రకాల వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నధని, కాబట్టి పేద వర్గాల వారు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఫీజులు కట్టి అప్పుల పాలు కావద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లాకు టిఫా స్కానింగ్ మంజూరు చేసిన సీఎం కేసీఆర్ తో పాటు, మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డాక్టర్ శివదయాళ్, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ మునిసిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి,మున్సిపల్ కౌన్సిలర్ ఆర్కె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన, రుచికరమైన వంటలు అందించి.. వినియోగదారుల మన్ననలు పొందాలి

-మంకమ్మతోటలో మదీన మందిహౌజ్ ప్రారంభించిన మంత్రి గంగుల.. ఎంఐఎం నేతగులాం అహ్మద్

కరీంనగర్, నవంబర్ 28:నాణ్యమైన, రుచికరమైన వంటలను అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంకమ్మతోట మెయిన్ రోడ్ లో మదీన మల్టి కుషైన్ బిర్యానీ, మంది హౌజ్ రెస్టారెంట్ లను మంత్రి కమలాకర్, ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, బొమ్మకల్ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్, డివిజన్ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ శుచి శుభ్రతతో, ఉన్నతస్థాయి ప్రమాణాలను పాటిస్తూ.. వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా మంచి సేవలను అందించినపుడే వారి మన్ననలు పొందుతారని, తద్వారా వ్యాపారం లోను లాభాలు ఆర్జించవచ్చన్నారు. రెస్టారెంట్ కు మంచి పేరు వస్తుందని అన్నారు. రెస్టారెంట్ నిర్వాహకులు మహమ్మద్ ఆయూబ్, అబ్దుల్ ఖాలీఖ్ లను మంత్రి గంగుల అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్ దువా ప్రార్థన చేశారు. ఈసందర్భంగా నిర్వాహకులు మంత్రి గంగుల తో పాటు అతిథులు అందరికీ పూలమాలలు, శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అగ్రహారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వడ్లూరి శ్రీనివాస్.

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 28: (నేటినిజం ప్రతినిధి): స్థానిక శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు ని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .కళాశాల యొక్క మొదటి సంవత్సరం ప్రవేశాలు పెంచడం పట్ల శాసనసభ్యులు ప్రిన్సిపల్ ని మరియు అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం కళాశాలలో జరుగుతున్న టువంటి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. కళాశాలలో సుమారు 300 వరకు బాలికలు విద్యను అభ్యసించుచున్నారని వారికి కళాశాల ప్రాంగణంలో హాస్టల్ వసతి మరియు కళాశాల ఆవరణలో బీటీ రోడ్డు నిర్మాణము మరియు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ శాసనసభ్యులను కోరారు .కళాశాల సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని శాసనసభ్యులు హామీ ఇచ్చారని ప్రిన్సిపల్ తెలిపారు .తర్వాత శాసనసభ్యులను ప్రిన్సిపల్ మరియు కళాశాల బృందం ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి శ్రీనివాస్,పరిపాలనాధికారి ఎండి అంజద్ అలీ, అధ్యాపక బృందంతదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే మూడు రాజధానులు : సజ్జల

అమరావతి: నవంబర్ 28:ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధి కోసమే మూడు రాజధానులని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ? అభివృద్ధి వికేంద్రీకరణకు వైసీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు టీడీపీ అన్యాయం చేస్తోందన్నారు. మూడు రాజధానుల నిర్ణయం సామాజిక న్యాయానికి అనుగుణంగా ఉందన్నారు. గతంలో హైకోర్టు తీర్పు సామాజిక న్యాయానికి భిన్నంగా ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు

మహాత్మునికి ఘన నివాళులు

ఖమ్మం, నవంబర్ 28: (నేటినిజం ప్రతినిధి): సామాజిక అసమానతలు తొలగించిన క్రాంతిరేఖ.. దీనజనుల జీవితాల్లో వెలుగు రేఖ మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచనల మేరకు సోమవారం వీడియోస్ క్యాంపు కార్యాలయంలో పూలే సేవలను స్మరించుకుంటు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. అణగారిన వర్గాలకు సమాన హక్కు ఉండాలంటూ జ్యోతిరావు పూలే చేసిన పోరాటంను వారు గుర్తుచేశారు. బలహీన వర్గాల్లో మహిళలు చదువుకోవాలని ఆరాటపడిన వ్యక్తి పూలే అని కొనియాడారు. పూలేలు అమలు పరిచిన విధానాలను ఇప్పటికి ఆచరిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలోని పౌరుల్లో ఎక్కువ, తక్కువ అనే బేధాభిప్రాయాలు రాకుండా ఉండేందుకు పూలే పాటు పడ్డారని తెలిపారు. బలహీన వర్గాల కుటుంబాల నుంచి ఇంజనీర్లు, డాక్టర్లు, కలెక్టర్లు రావాలని ఆలోచన చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని పూలే స్ఫూర్తితోనే రాష్ట్రంలో విద్యను బలోపేతం చేసి పేదలు, సామాన్యులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అనేక పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. పేద విద్యార్థుల చదువుకు ఎంత ఖర్చైనా భరిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసాతోనే మన ఊరు- మన బడి ద్వారా ప్రతి ఒక్కరికీ కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్ కుమార్, తెరాస నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు మక్బూల్, దందా జ్యోతి రెడ్డి, ఆమృతమ్మ, మంత్రి పిఏ సిహెచ్ రవి కిరణ్, నాయకులు సైదారావు, జక్కుల లక్ష్మయ్య, షకీనా, మందడపు నర్సింహారావు, స్వరూప, పాషా, మేకల సుగుణ రావు, తదితరులు ఉన్నారు.

క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు

- రాణించిన విద్యార్థులకు అభినందనలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 28: (నేటినిజం ప్రతినిధి): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో జరిగిన అండ రామ్ అండర్14 క్రికెట్ పోటీల్లో సిరిసిల్ల పట్టణం విద్యానగర్లోని శ్రీ చైతన్య స్కూల్ కు చెందిన విద్యార్థులు బి.అక్షయ్, కె.ట్యూషర్ రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టులో ప్రతిభ కనబరిచారని ఒకరు జార్ఖండ్లో జరిగే జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్టుప్రిన్సిపాల్ వెంకటేష్ తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేష్, ఉపాధ్యాయుల బృందం సత్కరించారు. ఈ సందర్భంగావిద్యార్థులను శ్రీ చైతన్య స్కూల్ చైర్మెన్ శ్రీధర్, డైరక్టర్ శ్రీ విద్య, జిఎల్ ఆర్ లక్ష్మణ్ రావు, రీజనల్ ఇన్చార్జి ముద్రకోల రాజు ప్రిన్సిపాల్ వెంకటేష్, , డిన్ జి. గణేష్ సి బ్యాచ్ ఇంచార్జ్ రవీందర్, పి టి జగన్, శ్రీధర్,,ఉపాధ్యాయుల బృందం తదితరులు అభినందించారు .

IN THE COURT OF THE MACT CUM 1st. ADDL CHIEF JUDGE AT: SECUNDERABAD
O.P. No. 388 OF 2022
Between:
Y. Purnachander
....PETITIONER
AND
1.Petty Guy Stephane Biboum, Driver, R/o.C/o.M/S.Conflux Systems Pvt.Ltd, H.No.4-50/P-1/63, Plot No.63, Jayabheri, Enclave, Gachibowli, Hyderabad-32
....Respondent No.1
2. M/S.Conflux Systems Pvt.Ltd, Manager, H.No. 4-50/P-1/63, Plot No.63, Jayabheri Enclave, Gachi bowli, Hyderabad-32
.... Respondent No.2
NOTICE
Please take Notice that the Petitioner has filed the above O.P. No. 388/2022 for compensation against the respondent No.1 and 2, and the above O.P. is posted to **01-12-2022** at 10.30.A.M. for your appe arance either in person or through Advocate. If you are fail to appear on that day this case will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Counsel for Petitioner
G.ASWINI KUMAR
G.VENKAT NAGESEH
ADVOCATES
H.No. 12-11-329
WARASIGUDA
SECUNDERABAD
CELL NO: 9848145873

IN THE COURT OF THE MACT CUM 12th. ADDL CHIEF JUDGE AT: SECUNDERABAD
O.P. No. 503 OF 2022
Between:
R. Sandya
....PETITIONER
AND
1. K.Srinivasulu, S/o.K.Balaiah Reddy, 35 years, R/o.H.No.14-44/2, Plot No.128, PN Reddy Nagar, Near Saibaba temple, Saroornagar, Hyderabad-35
... Respondent No.1.
NOTICE
Please take Notice that the Petitioner has filed the above O.P. No. 503/2022 for compensation against the respondent No.1 and 2, and the above O.P. is posted to **30-11-2022** at 10.30.A.M. for your appe arance either in person or through Advocate. If you are fail to appear on that day this case will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Counsel for Petitioner
G.ASWINI KUMAR
G.VENKAT NAGESEH
ADVOCATES
H.No. 12-11-329
WARASIGUDA
SECUNDERABAD
CELL NO: 9848145873

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.